1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 47 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 23 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 23 january 2025 PAGES : 8 PRICE : 5/-




## మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం

- ప్రయాణికుల మీదకు దూసుకెళ్లిన రైలు...
- 8 మంది దుర్మరణం!
- పుష్పక్ ఎక్స్ ప్రెస్ ట్రెన్‌లో మంటలు చెలరేగాయన్న వదంతులతో భయాందోళనలకు గురై చైన్ లాగి కిందికి దిగిన ప్రయాణికులు
- పట్టాలు దాటుతున్న ఆ ప్రయాణికులను మరో ట్రాక్ వేగంగా దూసుకొచ్చిన కర్ణాటక ఎక్స్ ప్రెస్

## గూగుల్ క్లౌడ్ విస్తరణకు
# ఏపీ అనుకూలం

- దావోస్‌లో సీఎం చంద్రబాబు
- విశాఖలో డిజైన్ కేంద్రం ఏర్పాటును పరిశీలించాలని గూగుల్ కు విజ్ఞప్తి
- మూలపేటలో పెట్టుబడులకు పెట్రోనాస్ సంస్థకు ఆహ్వానం
- దావోస్ లో మూడో రోజు కూడా చంద్రబాబు కీలక సమావేశాలు
- దావోస్‌లో బిల్ గేట్స్ తో చంద్రబాబు భేటీ
- దావోస్ లో చంద్రబాబు టీమ్ పర్యటనకు మూడో రోజు
- పలు కీలక సమావేశాలు
- ఎన్నో ఏళ్ల తర్వాత బిల్ గేట్స్‌ను మళ్లీ కలిశానంటూ ట్వీట్



**దావోస్**

సర్వర్‌ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖపట్నంలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఏపీని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో భాగంగా దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. మూడో రోజు పర్యటనలో రాష్ట్రానికి పెట్టుబడుల్ని ఆకట్టుకునేందుకు ప్రముఖ సంస్థల అధిపతులతో చర్చలు జరిపారు. క్లౌడ్ ప్రొవైడింగ్ రంగంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద సంస్థ అయిన గూగుల్ క్లౌడ్.. తన ప్లాట్‌ఫామ్ కింద ఇప్పటికే భారత్‌లోని ఢిల్లీ, ముంబైలో రెండు క్లౌడ్ - మిగతా3లో



## రాజధాని అమరావతికి
# మళ్లీ గుడ్ న్యూస్

- అమరావతి నిర్మాణానికి రూ.11 వేల కోట్లు...
- నిధుల విడుదలకు హడ్కో ఆమోదం
- ఊపందుకోనున్న ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం
- రూ.11 వేల కోట్ల రుణానికి హడ్కో ఆమోదం
- హర్షం వ్యక్తం చేసిన మంత్రి నారాయణ

**అమరావతి**

ఏపీ రాజధాని అమరావతికి హడ్కో శుభవార్త చెప్పింది. అమరావతి నిర్మాణానికి రూ.11 వేల కోట్ల నిధుల విడుదలకు హడ్కో అంగీకారం తెలిపింది. దీనిపై ఏపీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ స్పందించారు. అమరావతి నిర్మాణానికి రూ.11 వేల కోట్ల నిధుల కోసం హడ్కోతో సంప్రదింపులు జరిపామని వెల్లడించారు. హడ్కో నిర్ణయంతో రాజధాని పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం హడ్కో గతంలోనే రూ.11 వేల కోట్లు కేటాయించింది. దీనిపై గతేడాది అక్టోబరులోనే మంత్రి నారాయణ హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్టతో సమావేశమై నిధుల విడుదలపై చర్చించారు. హడ్కో నుంచి - మిగతా3లో

## ఇన్నొవేషన్ పార్కు స్థాపనకు
# మద్దతునివ్వండి

- 56 హెచ్ విడిసి సాంకేతికత అమలులో సహకారం అందించండి
- వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణాన్ని వేగవంతం చేయండి
- హిటాచీ ఇండియా ఎండి భరత్ కౌశల్ తో మంత్రి లోకేష్ భేటీ
- ఎపిలో వరల్డ్ ట్రేడ్ సెంటర్లను ఏర్పాటు చేయండి
- డబ్ల్యుటిసిఎ గ్లోబల్ చైర్ జాన్ డ్రూతో మంత్రి లోకేష్ భేటీ
- టెమాసెక్ స్ట్రాటజిక్ హెడ్ రవి లాంబాతో మంత్రి లోకేష్ భేటీ



**దావోస్**

హిటాచీ ఇండియా ఎండి భరత్ కౌశల్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వెడేర్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... సమర్థవంతమైన పవర్ ట్రాన్స్ మిషన్ కోసం రాష్ట్రంలో హెచ్ విడిసి (హై వోల్టేజి డైరక్ట్ కరెంట్) వంటి అధునాతన సాంకేతికతలను అమలు చేయడంలో సహకరించండి. వైజాగ్ మెట్రో ప్రాజెక్టు, గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలకు సాంకేతిక సహకారాన్ని అందించండి. సస్టైయినబుల్ డెవలప్ మెంట్ గోల్ లక్ష్యానికి - మిగతా3లో

## ఆ ఎమ్మెల్యేపై బహిష్కరణ వేటు వేసిన జేడీయూ!



- మణిపూర్‌లో కీలక పరిణామం...
- బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న నితీశ్ కుమార్ పార్టీ
- బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న జేడీయూ
- తమ ఏకైన ఎమ్మెల్యే ప్రతిపక్షంలో ఉంటాడన్న రాష్ట్ర జేడీయూ అధ్యక్షుడు
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిపై వేటు
- అలాంటిదేమీ లేదంటూ జేడీయూ అధినాయకత్వం వివరణ
- మరోసారి చర్చనీయాంశంగా మారిన నితీశ్ కుమార్ వైఖరి




## తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు
# జడ్జిలు నియామకం

- ఏపీ హైకోర్టుకు ఇద్దరు కొత్త జడ్జిల నియామకం
- ఏపీ హైకోర్టు అడిషనల్ జడ్జిలుగా హరిహరనాథ శర్మ, లక్ష్మణరావు
- రాష్ట్రపతి ఉత్వర్వులు
- నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ

3

## మళ్లీ రాజ్యసభకు
# అన్నయ్య?

- ఏ నిర్ణయం తీసుకున్నా దానివల్ల బీజేపీకి ఎంత లబ్ధి జరుగుతుందనే ఈ ఇద్దరు నేతలు ఆలోచిస్తారు
- ప్రస్తుత రాజకీయాల్లో ఇది చాలా అవసరం
- గతంలో వీరిద్దరు తీసుకున్న నిర్ణయాలు బీజేపీకి ఎంతో లాభం చేశాయి
- సౌత్‌పై పట్టు కోసం వీరు ఎంత ప్రయత్నించినా.. అనుకున్న స్థాయిలో ఫలితాలు రావడం లేదు.
- చిరంజీవిని మళ్లీ రాజ్యసభకు పంపాలని బీజేపీ ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది.



**విజయవాడ**

రాజకీయ వ్యూహాలు రచించడంలో నరేంద్ర మోదీ, అమిత్ షా ద్వయం దిట్ట. ఏ నిర్ణయం తీసుకున్నా దానివల్ల బీజేపీకి ఎంత లబ్ధి జరుగుతుందనే ఈ ఇద్దరు నేతలు ఆలోచిస్తారు. ప్రస్తుత రాజకీయాల్లో ఇది చాలా అవసరం. గతంలో వీరిద్దరు తీసుకున్న నిర్ణయాలు బీజేపీకి ఎంతో లాభం చేశాయి. అయితే.. అవి నార్త్ ఇండియా వరకే పరిమితం అయ్యాయి. సౌత్‌పై పట్టు కోసం వీరు ఎంత ప్రయత్నించినా.. అనుకున్న స్థాయిలో ఫలితాలు రావడం లేదు. దీంతో ప్రాంతీయ పార్టీలపై ఆధారపడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీ మరో గట్టి ప్లాన్ వేసినట్టు పొలిటికల్ సర్కిల్‌లో టాక్ వినిపిస్తోంది. - మిగతా3లో



## ఆప్ మధ్యతరగతి
# మేనిఫెస్టో

- మధ్య తరగతి ప్రజల కోసం 'ఆప్' ఏడు సూత్రాల 'మేనిఫెస్టో'
- ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్
- 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య చికిత్స
- ప్రస్తుతం ఉన్న పథకాలను విస్తృతపరచడంతో పాటు మధ్యతరగతి ప్రజానీకంపై మరింత దృష్టి పెడతామని హామీ
- గత 75 ఏళ్లలో ఒక పార్టీ తరువాత మరొకటి అధికారంలోకి వచ్చినప్పటికీ మధ్యతరగతి వారు అణిచివేతకు గురవుతున్నారు

# గూగుల్ క్లౌడ్ విస్తరణకు ఏపీ అనుకూలం

-మొదటిపేజీ తరువాయి

రీజియన్లు ఏర్పాటు చేసింది. ఇటీవల విశాఖపట్నంలో తమ 'డేటా సిటీ' ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగాన్ని అభివృద్ధి చేయడానికి, రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పెంపొందించేందకు ఏపీతో ఒప్పందం చేసుకుంది.

**పెట్రోనాస్ ప్రెసిడెంట్‌తో ముఖ్యమంత్రి చర్చలు**

పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. 'పెట్రోనాస్' మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా, గ్రీన్ మాలిక్యులస్‌కు సంబంధించి భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. 2030 కల్లా ఏడాదికి 5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు సంబంధించి కాకినాడ ప్లాంటులో రూ.13,000 కోట్ల నుంచి రూ.15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ పెట్టుబడులు పెట్టాల్సిందిగా ముహమ్మద్ తౌఫిక్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

**పెప్సీకో అధిపతులతో సమావేశం**

పెప్సీకో ఇంటర్నేషన్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. పెప్సీకో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్. ఇప్పటికే ఏపీలోని శ్రీసిటీలో బాటిలింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్న పెప్సికో బెవరేజెస్... విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు



విస్తరించాల్సిందిగా కోరారు. కుర్‌కురే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుతో పాటు పెప్సీకో తమ సప్లై చైన్ ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ఏపీసీఎన్ఎఫ్‌తో భాగస్వామ్యం కావాలని సూచించారు. బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయ ప్రతినిధి హమద్ అల్ మహ్మీద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించిన ముఖ్యమంత్రి... స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజనెస్ కోసం ఏపీకి రావాలని వారిని ఆహ్వానించారు.

**దావోస్ లో బిల్ గేట్స్ తో చంద్రబాబు భేటీ**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ లో నేడు మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ తో సమావేశమయ్యారు. దీనిపై చంద్రబాబు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. బిల్ గేట్స్ తో తొలిసారిగా 1995లో కలిశానని... అప్పుడు తమ మధ్య ఐటీ గురించి చర్చ జరిగిందని వెల్లడించారు. ఇప్పుడు 2025లో మరోసారి గేట్స్ తో సమావేశమయ్యానని, అయితే ఈసారి తమ మధ్య ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) అంశం చర్చకు వచ్చిందని చంద్రబాబు వివరించారు. ఎన్నో సంవత్సరాల తర్వాత బిల్ గేట్స్ ను మళ్లీ కలవడం సంతోషం కలిగించిందని తెలిపారు.

# ఇన్నొవేషన్ పార్కు స్థాపనకు మద్దతునివ్వండి

-మొదటిపేజీ తరువాయి

అనుగుణంగా ఇన్నొవేషన్ పార్కు స్థాపనకు మద్దతునివ్వండి. ఎనర్జీ సెక్టార్ లో వైవిధ్యమైన టాలెంట్ పూల్ ను అభివృద్ధి చేయడానికి స్కిల్ డెవలప్ మెంట్ ఇనిషియేటివ్స్ లో చేయూతనివ్వండి. రాష్ట్రంలో 3 వేస్ట్-టు-ఎనర్జీ (డబిఇ) ప్లాంట్‌ల (కడప, అనంతపురం, తాడేపల్లిగూడెం) ఏర్పాటుకు సంబంధించి గత ప్రణాళికలను పునఃపరిశీలించి... వాటిని గ్రౌండింగ్ చేసే కార్యక్రమాలను వేగవంతం చేయండి. ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేకించి వైజాగ్, విజయవాడ, తిరుపతి పరిసర ప్రాంతాల్లో స్థలం, ప్రతిభగల యువ నిపుణులు అందుబాటులో ఉన్నారు. 2030నాటికి 78 గిగావాట్ల సోలార్, 35 గిగావాట్ల సోలార్ ఎనర్జీ లక్ష్యంగా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలను ఏపి ప్రభుత్వం ప్రకటించిందని మంత్రి లోకేష్ తెలిపారు.

హిటాచీ ఇండియా ఎండి భరత్ కౌశల్ మాట్లాడుతూ... హిటాచీ ఇండియా రాబోయే నాలుగైదేళ్లలో భారత్ లో తమ కార్యకలాపాల విస్తరణ, అప్ గ్రేడేషన్, ఎనర్జీ ట్రాన్స్ మిషన్, ట్రాన్సిషన్ ప్రొడక్ట్ విభాగాల అభివృద్ధికి రూ.2వేల కోట్లు పెట్టుబడి పెట్టాలని భావిస్తోంది. జాన్సన్ కంట్రోల్స్-హిటాచీ ఎయిర్ కండిషనింగ్ ఇండియా లిమిటెడ్ (ఏఅఊ-ఎఔ) సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి, విజయవాడ, కాకినాడలో బహుళ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ప్రారంభించింది. అనంతపురం బొబ్బిలిలో మరో రెండు కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నాం. 2018లో ఆంధ్రప్రదేశ్‌లో మూడు వేస్ట్-టు-ఎనర్జీ (డబిఇ) ప్లాంట్‌లను నిర్మించడానికి హిటాచీ జోసెన్ ఇండియా కాంట్రాక్టులను పొందింది. ఈ ప్లాంట్‌లను కడప, అనంతపురం, తాడేపల్లిగూడెంలలో స్థాపించాలని నిర్ణయించాం. కంపెనీ సహచరులతో చర్చించి ఈ ప్లాంట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. రియల్ టైమ్ డేటా అనలిటిక్స్ ద్వారా పబ్లిక్ సర్వీస్ డెలివరీని మెరుగుపరిచే సిస్టమ్‌లను హిటాచీ అభివృద్ధి చేస్తోందని చెప్పారు.

**ఏపిలో వరల్డ్ ట్రేడ్ సెంటర్లను ఏర్పాటు చేయండి**




డబ్ల్యుటిసిఎ గ్లోబల్ చైర్ జాన్ డ్రూతో మంత్రి లోకేష్ భేటీ

వరల్డ్ ట్రేడ్ సెంటర్స్ అసోసియేషన్ గ్లోబల్ చైర్ జాన్ డ్రూతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వేడేర్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ, విజయవాడ, తిరుపతి నగరాల్లో వరల్డ్ ట్రేడ్ సెంటర్లను ఏర్పాటుచేయండి. ఆగ్నేయాసియా, మిడిల్ ఈస్ట్ ఆసియాతో భారత మార్కెట్ ను అనుసంధానించడానికి వీలుగా ఎపిలో ట్రేడ్ హబ్ ను ఏర్పాటు చేయండి. చిఅం నెట్‌వర్క్ , ట్రేడ్ ఈవెంట్‌ల ద్వారా చిన్నతరహా పరిశ్రమలకు గ్లోబల్ మార్కెట్ యాక్సెస్‌ను అందించడానికి సహకారం అందించాలని కోరారు. జాన్ డ్రూ మాట్లాడుతూ.... వాణిజ్యం, పెట్టుబడుల ప్రోత్సాహానికి గ్లోబల్ నెట్ వర్క్ ఏర్పాటులో భాగంగా ప్రపంచవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో 300 వరల్డ్ ట్రేడ్ సెంటర్లను నిర్వహిస్తున్నాం. ప్రస్తుతం భారత్ లో 13 డబ్ల్యుటిసి సెంటర్లు పనిచేస్తుండగా, 7 నిర్మాణంలో ఉన్నారు. మరో 9చోట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ఆఫ్రికా, ఆగ్నేయాసియా, లాటిన్ అమెరికా వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లపై దృష్టి సారించి ప్రపంచ వాణిజ్య నెట్‌వర్క్‌లలో భారతదేశ మార్కెట్ ను సులభతరం చేయాలని భావిస్తున్నాం. భారతీయ వ్యాపారాలు, అంతర్జాతీయ మార్కెట్ల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, ఇండియా బెస్ట్ ట్రేడ్ హబ్ లను ప్రాంతీయ మార్కెట్ లకు అనుసంధానించాలని తాము భావిస్తున్నట్లు చెప్పారు. ఎపిలో వరల్డ్ ట్రేడ్ సెంటర్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని జాన్ డ్రూ చెప్పారు.

**ఇండస్ట్రియల్ పార్కులు, డాటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టండి**

టెమాసెక్ హోల్డింగ్స్ భారత స్టాటజిక్ ఇనిషియేటివ్ హెడ్ రవి లాంబాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వేడేర్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... శరగవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ లో టెమాసెక్ గ్రూపు అనుబంధ సంస్థ క్యాపిటా ల్యాండ్ ద్వారా ఇండస్ట్రియల్ పార్కులు, డాటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టండి. ఎపి ఇండస్ట్రియల్ క్లస్టర్‌లలో ఖీఇమి మోడల్ లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయండి. వైజాగ్, తిరుపతి నగరాల్లో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయండి. అనుబంధ సంస్థ సెంబ్ కార్ప్ తో కలసి రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి. వైజాగ్, తిరుపతిలో సెమా టెక్ టెలీమీడియా ద్వారా డేటా సెంటర్లు, డాటా సెంటర్ పార్కుల ఏర్పాటుకు సహకరించండి. ఎపిలో మూడు అతిపెద్ద ఇండస్ట్రియల్ కారిడార్లు, 20 ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఉన్నాయి. పవర్ ట్రాన్స్ మిషన్ ను బలోపేతం చేయడం, గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపర్చడం, బ్యాకప్ కోసం సెంబ్ కార్ప్ ఇండియా ద్వారా పెట్టుబడులు పెట్టాలని మంత్రి నారా లోకేష్ కోరారు. రవి లాంబా మాట్లాడుతూ... రాబోయే మూడేళ్లలో భారత ఫైనాన్షియల్ సర్వీసెస్, హెల్త్ కేర్ రంగాల్లో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని భావిస్తున్నాం. 2028 నాటికి క్యాపిటా ల్యాండ్ ద్వారా భారత రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులను రెట్టింపు చేయాలని అనుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచర ఎగ్జిక్యూటివ్ లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# అంతా క్లియర్... పోర్టు వివాదానికి ఫుల్ స్టాప్

**కాకినాడ :** కాకినాడ సీ పోర్టుకు సంబంధించి గత కొన్ని నెలలుగా జరుగుతున్న వివాదం ఎట్టకేలకు ఓ కొలిక్కి వచ్చింది. కేవీరావుకు కాకినాడ పోర్టుకు సంబంధించిన వాటాలను అరబిందో తిరిగి ఇచ్చేసింది. దీంతో కాకినాడ సెజ్ అరబిందో వశమైంది. కేవీరావుకు కాకినాడ సీ పోర్టు, అరబిందోకు కాకినాడ సెజ్ కేటాయింపుపై రాజీ కుదిరినట్లు తెలుస్తోంది. దీంతో గత ఎనిమిది నెలలుగా సాగుతోన్న వివాదానికి ఫుల్‌స్టాప్ పడినట్లు అయింది. అప్పట్లో రూ.2,500 కోట్ల విలువైన 2.15 కోట్ల షేర్లను తన వద్ద రూ. 494 కోట్లకే లాగేసుకున్నారని కేవీరావు ఆరోపించారు. అదే సమయంలో కాకినాడ సెజ్‌లో కేవీరావుకు చెందిన 8 వేల ఎకరాలు అరబిందో సొంతమైంది. వైసీపీ హయంలో బలవంతంగా వాటాలను బదిలీ చేసుకున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఐడీకి కేవీరావు ఫిర్యాదు చేశారు. సీఐడీ ఫిర్యాదు ఆధారంగా రూ.494 కోట్ల చెల్లింపులపై ఈడీ కూడా రంగంలోకి దిగి, మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. ఇప్పటికే వైసీపీ ఎంపీ వి.విజయసాయి రెడ్డి, వైవీ విక్రాంత్ రెడ్డిలను ఈడీ అధికారులు విచారించారు. దీంతో ఈ వివాదం కీలకమలుపు తిరిగింది. కేవీరావు నుంచి అప్పట్లో తీసుకున్న వాటాలను అరబిందో సంస్థ తిరిగి ఆయనకే అప్పగించింది. దీంతో కాకినాడ సీపోర్టు డీల్ రివర్స్ అయింది. కాకినాడ సీపోర్టు మళ్లీ పాత యజమాని కేవీరావు చేతికే దక్కిందికాకినాడ సీపోర్టుకు సంబంధించిన 41.12 శాతం వాటాలను కేవీరావుకు మూడు రోజుల క్రితమే అరబిందో బదిలీ చేసినట్లు తెలుస్తోంది. ఈ వివాదంపై పై స్థాయిలోని వ్యక్తులు రంగంలోకి దిగి, ఇరు పక్షాలను కూర్చోబెట్టి మధ్యవర్తిత్వం చేశారని సమాచారం. పెద్ద స్థాయిలోనే డీల్ కుదిరినట్లు సమాచారం. పోర్టులోని వాటాలను బదిలీ చేసేందుకు సిద్ధపడిన అరబిందో ఒక షరతు పెట్టింది. సెజ్‌ను వదిలేయాలంటూ షరతు విధించింది. దీనికి సమ్మతించిన తరువాతే అరబిందో పేరుతో ఉన్న 2.15 కోట్ల షేర్లు కేవీరావుకు బదిలీ చేసినట్లు తెలిసింది. దీనికి సంబంధించి అప్పట్లో కేవీరావుకు అరబిందోకు ఇచ్చిన మొత్తాన్ని, షేర్లు బదిలీ చేయడంతో తిరిగి అరబిందోకి కేవీరావు ఇచ్చేశారని తెలిసింది. దీంతో కాకినాడ పోర్టు కేవీరావు వశమైంది. మరోవైపు కాకినాడ సెజ్‌లో ఉన్న కేవీరావుకు చెందిన 8 వేల ఎకరాలను అరబిందో వశమైంది. ఇప్పుడు ఎవరి వ్యాపారాలు వారు చేసుకోవాలని పెద్దలు రాజీ కుదిర్చిన సమయంలో పేర్కొన్నట్లు తెలిసింది. 1990లో కాకినాడ సీపోర్టును ఏడీబీ రుణంతో నిర్మించారు. ప్రభుత్వం నిర్మించిన ఈ పోర్టును 1998లో చంద్రబాబు, దాని నిర్వహణ బాధ్యతను ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చారు. అలా ఆ పోర్టు కేవీరావుకు వచ్చింది. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అండతో కేవీరావుకు చెందిన కాకినాడ సీపోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌లోని 41 శాతం వాటాలను అరబిందో రియాల్టీ బదిలీ అయ్యాయి. అప్పుడు అరబిందో యాజమాన్యం తాము 41 శాతం వాటాలను కొనుగోలు చేసుకున్నామని చెప్పింది. అయితే కేవీరావు మాత్రం తనను బెదిరించి వాటాలను లాక్కొన్నారని ఆరోపించారు. అంతేతప్ప వాటిని తిరిగి పొందడానికి పెద్దగా న్యాయపోరాటం చేసిన దాఖలాలు లేవు. ఏం చేసిన ఫలితముండదని కేవీరావు భావించి ఉండొచ్చని పలువురు అంటున్నారుఅయితే 2024 ఎన్నికల్లో ప్రభుత్వం మారింది. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అప్పటి వరకు మిన్నకున్న కేవీరావు ఒక్కసారిగా అరబిందో తనను బెదిరించి సీపోర్టులోని వాటాలను లాక్కొందని విమర్శిస్తూ సీఐడీకి ఫిర్యాదు చేశారు. దీంతో సీఐడీ కేసు నమోదు చేసి విచారణ మొదలెట్టింది.

## తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు జడ్జిలు నియమాకం

**న్యూఢిల్లీ :** తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తుల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. అందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులను బుధవారం కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. అందులోభాగంగా తెలంగాణ హైకోర్టుకు నలుగురు న్యాయమూర్తులు జస్టిస్ రేణుక ఎర్రా, జస్టిస్ నర్సింగరావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి ఎడ, జస్టిస్ మధుసూధనరావు బొబ్బిలి రామయ్యలను నియమించింది. అలాగే ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులు.. జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ యడవల్లి లక్ష్మణరావులను నియమించింది. తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తులను ఎంపిక చేసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన నాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలో ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమైంది. అందుకు పలువురు న్యాయమూర్తుల పేర్లను కేంద్రానికి సిఫార్స్ చేసింది. వీరి నియమాకానికి సంబంధించి.. ఈ రోజు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసింది. అయితే హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉంది.

కానీ ప్రస్తుతం 28 మంది న్యాయమూర్తులే ఉన్నారు. ప్రస్తుతం కొలీజియం సిఫారసు చేసిన ఇద్దరూ వస్తే ఆ సంఖ్య 30కి చేరుతుంది. మరో ఏడుగురు న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే తెలంగాణ హైకోర్టులో పలు ఖాళీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నలుగురు న్యాయమూర్తుల పేర్లను సిఫార్స్ చేశారు. వీరు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు.

**నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ**

ఏపీ హైకోర్టుకు కొత్తగా ఇద్దరు అడిషనల్ జడ్జిలను నియమించారు. ఏపీ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా అవధానం హరిహరనాథ శర్మ, డాక్టర్ యడవల్లి లక్ష్మణరావులను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు కేంద్ర లా అండ్ జస్టిస్ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అవధానం హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు ఏపీ హైకోర్టు అడిషనల్ జడ్జిలుగా రెండేళ్ల పాటు కొనసాగుతారు. వీరిద్దరినీ అదనపు జడ్జిలుగా నియమించాలన్న ప్రతిపాదనకు జనవరి 11న జరిగిన సమావేశంలో సుప్రీంకోర్టు కొలీజయం ఆమోదం తెలిపింది.

## రాజధాని అమరావతికి మళ్లీ గుడ్ న్యూస్

-మొదటిపేజీ తరువాయి

రుణం విడుదలకు ఏపీ ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు, నిధుల వినియోగం తీరుతెన్నులను మంత్రి నారాయణ అప్పట్లోనే హడ్కో సీఎండీకి వివరించారు. ఈ నేపథ్యంలో, తాజాగా ముంబయిలో జరిగిన హడ్కో బోర్డు సమావేశంలో నిధుల విడుదలకు ఆమోదం లభించింది.

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాజధాని నిర్మాణానికి రూ.11 వేల కోట్లు విడుదల చేయాలని హుడ్కో నిర్ణయించింది. ఈ మేరకు ముంబైలో జరిగిన హడ్కో బోర్డు సమావేశంలో నిర్ణయించినట్లు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణానికి హడ్కో ద్వారా రూ.11 వేల కోట్ల రుణం కోసం తమ ప్రభుత్వం సంప్రదింపులు జరిపిందని ఆయన గుర్తు చేశారు. ఈ సంప్రదింపులతో హడ్కో సానుకూలంగా స్పందించిందన్నారు. ఈ హడ్కో నిర్ణయంతో రాజధాని అమరావతి పనులు వేగవంతమవుతాయని ఆయన స్పష్టం చేశారు.

గతేడాది మే, జూన్ మాసంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి ఆంధ్రప్రదేశ్ ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో గత ఐదేళ్లుగా.. అంటే 2019 నుంచి 2024 మే మాసం వరకు వైసీపీ పాలనలో రాష్ట్ర రాజధాని ఏదో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది. అలాంటి వేళ.. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇవ్వడంతో.. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అంతేకాదు.. రాజధాని అమరావతితోపాటు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తాము సైతం సహాయ సహకారాలు అందిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అగ్రనేతలు, ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సైతం ప్రకటించిన విషయం విధితమే.

ఇక కేంద్రంలో ఎన్డీయే సర్కార్, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరడంతో.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. కేంద్ర బడ్జెట్‌లో సైతం అమరావతి నిర్మాణానికి నిధులు సైతం కేటాయిస్తోంది. ఇక దేశీ, విదేశీ సంస్థలు సైతం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. మరోవైపు రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు ఆయన కేబినెట్ సహచరులు దావోస్‌లో పర్యటిస్తున్నారు. ఇంకోవైపు గత ఐదేళ్లలో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు జరగలేదు. సరికద.. ఉన్న పరిశ్రమ అమర రాజా సైతం పక్క రాష్ట్రానికి తరలిపోయింది. అలాగే లూలు సంస్థ సైతం గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు. కానీ చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తిరిన అనంతరం విశాఖ, తిరుపతి, విజయవాడలల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ సానుకూలంగా స్పందించింది. అలాంటి వేళ.. రాజధాని నిర్మాణానికి హుడ్కో నిధులు కేటాయించడం వల్ల.. ఆ ప్రాంతం మరింత త్వరితగతిన అభివృద్ధి చెందుతోందని అక్కడి వాసులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## మళ్లీ రాజ్యసభకు అన్నయ్య

-మొదటిపేజీ తరువాయి



ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలపై బీజేపీ ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది. ఇప్పటికే ఏపీలో పవన్‌కు రూట్ మ్యాప్ ఇచ్చిన బీజేపీ.. ఇప్పుడు తెలంగాణపైనా నజర్ పెట్టింది. ఈ క్రమంలోనే మెగాస్టార్ చిరంజీవిని తమవైపునకు తిప్పుకునే ప్రయత్నం చేస్తోంది. చిరంజీవిని మళ్లీ రాజ్యసభకు పంపాలని బీజేపీ ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. ఇటీవల ఢిల్లీలోని కిషన్ రెడ్డి ఇంట్లో సంక్రాంతి వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ప్రధాని మోదీ వచ్చారు. మెగాస్టార్ చిరంజీవి కూడా ఈ వేడుకలకు హాజరయ్యారు. మోదీ, చిరంజీవికి ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు. ఈ పరిణామాలే చిరంజీవిని రాజ్యసభకు పంపిస్తారనే ఊహాగాణాలకు బలం చేకూరుస్తున్నాయి. అయితే.. మళ్లీ పొలిటికల్ ఎంట్రీ ఇవ్వడం చిరుకు ఇష్టం లేదనే టాక్ వినిపిస్తోంది. దీనికి బీజేపీ మరో ప్లాన్ వేసినట్టు తెలుస్తోంది. బీజేపీలో చేరకున్నా.. రాష్ట్రపతి కోటాలో అన్నయ్యను పెద్దల సభకు పంపాలని ప్లాన్ చేస్తున్నట్టు కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇప్పటికే సుధామూర్తి లాంటివారిని అలాగే రాజ్యసభకు పంపారు. చిరంజీవిని కూడా ఇదే తరహాలో పంపాలని బీజేపీ ఆలోచిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ కారణంగానే పవన్ మరో సోదరుడు నాగబాబును రాజ్యసభకు పంపకుండా ఆపారనే చర్చ జరుగుతోంది. దక్షిణాది రాష్ట్రాల్లో ఒక్క కర్ణాటకలో మినహా.. వేరే ఎక్కడా బీజేపీకి చెప్పుకోదగ్గ స్థాయిలో బలం లేదు. సొంతంగా పోటీ చేసే దమ్మున్నా.. ఫలితాలు ఆశించిన స్థాయిలో వస్తాయనే నమ్మకం లేదు. అయితే.. మెగా ఫ్యామిలీకి ఏపీ, తెలంగాణలో భారీ స్థాయిలో ఫ్యాన్ బేస్ ఉంది. దీన్ని ఉపయోగించుకోవాలని బీజేపీ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. 2029 అసెంబ్లీ ఎన్నికల వరకైనా.. పవన్, చిరు ద్వారా బలపడాలని బీజేపీ ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. బీజేపీ ఇప్పటికే పవన్‌కు బాగా సపోర్ట్ ఇస్తోంది. అటు ఏపీలో పవన్ డిప్యూటీ సీఎంగా ఉన్నారు. పవన్ ద్వారా ఏపీలో బలమైన సామాజికవర్గాన్ని తమవైపునకు తిప్పుకోవాలని బీజేపీ ప్లాన్ చేస్తున్నట్టు ఆ మధ్య చర్చ జరిగింది. అటు పవన్ కళ్యాణ్ కూడా సనాతన హిందూధర్మం పేరుతో సంచలన వ్యాఖ్యలు చేశారు. వాటికి బీజేపీ సహా.. సంఘ్ పరివార్ నుంచి మద్దతు లభించింది. ఏపీలో ప్రస్తుతం పవన్‌తో రాజకీయం నడుస్తోంది. కానీ తెలంగాణలో ఆ పరిస్థితి లేదు. అందుకే.. చిరంజీవిని రాజ్యసభకు పంపి, తెలంగాణలో బలపడాలని బీజేపీ ప్లాన్ చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. పవన్‌ను ఏపీలో.. అన్నయ్యను తెలంగాణలో ఉపయోగించుకోవాలని కమలం లీడర్లు భావిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే.. బీజేపీ ప్రతిపాదనలకు చిరంజీవి ఒప్పుకుంటారా అన్నది అసలు సమస్య. అందుకే ఇటు పవన్ ద్వారా, అటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ద్వారా అన్నయ్యను ఒప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం జరుగుతోంది.



## విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 22)

విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. ఒంగోలు నగరంలో (తరువాయి 4లో...)

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# హాస్టళ్ల విద్యార్థులు ఉత్తమ ర్యాంకు సాధించాలి

- ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- మార్కాపురం ప్రభుత్వ వైద్యులు ప్రయివేటు వైద్యానికే ప్రాధాన్యత తాగునీటి బోర్లను రిపేరు చేయాలి
- నీటి ట్యాంకర్ల సమయం 48 గంటలకు పెంచాలి
- మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి
- పామూరులో వైద్యులు సరిగా డ్యూటీలకు హాజరుకావడం లేదు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి
- ఏరియా ఆసుపత్రిలో పలు విభాగాల వైద్యులను ఏర్పాటు చేయాలి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి
- రిమ్స్ ఆసుపత్రి పై వచ్చే వారం ప్రత్యేక సమీక్ష నిర్వహించాలి
- దాతల సాయంతో ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేస్తాం
- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జనవరి 22)

పేద పిల్లలు చదువుకుంటున్న సంక్షేమ హాస్టళ్ళ నిర్వహణలోగాని, ఉత్తమ పరీక్ష ఫలితాలు రాబట్టడంలో గాని నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. బుధవారం ఆయన ప్రకాశం భవనంలో సాంఘిక సంక్షేమ, వైద్య ఆరోగ్య, తాగునీటి సరఫరా శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, ఉగ్ర నరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాలతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్ళ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 143 కోట్ల రూపాయలను హాస్టళ్ళ మరమ్మతుల కోసం ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో మరమ్మతు పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా హాస్టళ్ళ నిర్మాణం అవసరంపైనా ఆయన ఆరా తీశారు. సంక్షేమ హాస్టల్లోని సిబ్బంది, ట్యూటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ హాస్టల్లో పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా మరింత దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన ఫలితాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా చర్యలు ్న తీసుకోవాలని అన్నారు, హాస్టల్లోని విద్యార్థులకు రెగ్యులర్గా ఆరోగ్య పరీక్షలు చేయాలని పునరుద్ఘాటించారు. ఖాళీలు ఉన్న చోట విద్యార్థుల సామాజిక తరగతితో సంబంధం లేకుండా అడ్మిషన్లు మంజూరు చేయాలని మంత్రి చెప్పారు. దివ్యాంగులైన విద్యార్థులు పెన్షన్ల కోసం ప్రతి నెల వారి స్వగ్రామాలకు వెళ్లకుండా ఆన్లైన్లోనే పెన్షన్ డబ్బులను వారి ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినందున ఈ దిశగా చర్యలు






తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలోని ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని, మాతా శిశు మరణాలు తగ్గించాలని, ఆసుపత్రులలో ప్రసవాలు పెంచాలని, ఆసు పత్రుల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని మంత్రి ఆదేశించారు. గుండెపోటు సంభవించినప్పుడు తక్షణమే ప్రమాదాన్ని నివారించడానికి ఇంజక్షన్ వేసే స్టెమీ ప్రాసెస్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో తాగునీటి సరఫరా అవుతున్న తీరును మంత్రి అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఆగస్టు వరకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సాగర్ జలాలను మరో విడత విడుదల చేయను న్నారని, వాటితో చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని మంత్రి చెప్పారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురంలోని ప్రభుత్వ (తరువాయి 4లో...)

## వృద్ధ మహిళలకు మత్తుమందు ఇచ్చి.. దొంగతనాలు చేసున్న కిలాడీ లేడి అరెస్టు

కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీసులు
బంగారు ఆభరణాలు రికవరీ
పోలీస్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 22)

వఅద్ద మహిళలకు మత్తుమందు ఇచ్చి వరుస దొంగతనాలు చేసున్న కిలాడీ లేడిని అరెస్టు చేశారు. బంగారు ఆభరణాలు రికవరీ చేశారు. ఈ సంధర్భంగా కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీసులను ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు. ఒంగోలులోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసు పూర్వపరాలను వివరించారు. టంగుటూరులోని వాణి నగర్‌లో నివాసం ఉంటున్న వఅద్ద మహిళలకు మత్తు మందు ఇచ్చి





## రహదారి భద్రతా నియమాలు పాటించడం మనందరి బాధ్యత

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 22)

రహదారి భద్రతా నియమాలు పాటించడం మనందరి బాధ్యత అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. "రహదారి భద్రతా మాసోత్సవాల"లో భాగంగా రవాణా శాఖ అధ్వర్యంలో బుధవారం ఒంగోలులో కళాశాల విద్యార్థులతో నిర్వహించిన "వాక్ థాన్' ను ఆయన జెండా (తరువాయి 4లో...)




## అంతా మా ఇష్టం

అంతా మా ఇష్టం....మాకేం జరిగినా ఫర్లేదు అన్నట్లుగా ఓ టూవీలర్ పై ఐదుగురు వెళుతున్న దృశ్యం షణ్ముఖ వెలుగు కెమెరాకు చిక్కింది. ఓ వైపు పోలీసులు నెత్తి నోరు మొత్తుకుంటున్నా వాహనదారులకు మాత్రం వారి మాటలు చెవికెక్కడం లేదన్నది ఈ దృశ్యం స్పష్టం చేస్తుంది. ప్రమాదాలు జరిగినపుడు ప్రభుత్వాల పై నిందలు వేయడం పరిపాటిగా మారింది. మరి ప్రభుత్వం, అధికారులు సూచిస్తున్న సూచనలు మనం ఎంత వరకు పాటిస్తున్నామో కూడా ఆలోచించాలి కదా.... ఇప్పటికైనా వాహనదారులు పోలీసుల సూచనలు పాటించి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని షణ్ముఖ వెలుగు దినపత్రిక ఆకాంక్షిస్తుంది....!!

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఉబ్బా అశోక్)

# హాస్టళ్ల విద్యార్థులు ఉత్తమ ర్యాంకు సాధించాలి







ఆసుపత్రిలో గతంలో 800 ఉన్న ఓపీలు ప్రస్తుతం 200లకు తగ్గిపోయాయని అన్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులపై శ్రద్ధ పెట్టకుండా వైద్యులు ప్రైవేట్ గా ప్రాక్టీస్ చేస్తున్నారని చెప్పారు. శానిటరీ వర్కర్ ను ఏజెంట్గా పెట్టుకుని దివ్యాంగుల పెన్షన్ కోసం నకిలీ సర్టిఫికెట్లను వైద్యులు మంజూరు చేశారని ఎమ్మెల్యే చెప్పారు. ఇప్పటివరకు సదరు శానిటరీ వర్కర్ పైన చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. దీనిపై సూపరింటెండెంట్ ను మంత్రి వివరణ కోరగా డీ.ఎం.ఈతో మీటింగ్ ఉండడంతో సూపరింటెండెంట్ రాలేదని, అందుకే తాను వచ్చానని డిప్యూటీ సూపరింటెండెంట్ చెప్పడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి, కలెక్టర్ సమీక్ష నిర్వహిస్తుంటే డి.ఎం.ఈ. రాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమీక్ష సమావేశాలకు ఉన్నతాధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలోని తాగునీటి బోర్వెల్స్ ను రిపేరు చేయించాలని ఎమ్మెల్యే కోరారు. పొదిలి ప్రాంతానికి వారానికి 30 గంటల పాటు చేస్తున్న తాగునీటి సరఫరాను కనీసం 48 గంటలకు పెంచాలని కోరారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ పామూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నుంచి కనిగిరికి డిప్యూటేషన్ పైన వేసిన గైనకాలజిస్ట్ అక్కడ విధులు నిర్వహించడంలేదని, పామూరుకు కూడా తిరిగి రాలేదని, చెప్పకుండా విధులకు గైర్హాజరైన ఆమెపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ రిమ్స్ ఆసుపత్రి పై వచ్చే నెల మొదటి వారంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. దాతల సహాయంతో ఆసుపత్రిని మరింతగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. మోటార్లు పనిచేయకపోవడం వలన మద్దిపాడు, ఒంగోలు, కొత్తపట్నం మండలాల్లోని సుమారు 50 గ్రామాలకు మంచినీటి సరఫరాలో 17 రోజులపాటు సమస్య తలెత్తినదని అన్నారు. ఇలాంటి సమయంలో ఉపయోగపడేలా స్పేర్



భాగాలను ముందుగానే ఎందుకు అందు బాటులో పెట్టుకోలేదని అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకుని ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒంగోలు నగర పరిధిలో వినియోగించకుండా ఉన్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు చెందిన 146 ఎకరాలను రెవిన్యూ శాఖకు బదలాయిస్తే పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వవచ్చని ఆయన అన్నారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఏరియా ఆసుపత్రిలో రేడియాలజిస్టు, పీడియాట్రీషియన్, అనస్థీషియా వైద్యులను నియమించాలని కోరారు. ఆ ఆసుపత్రిలో ఉన్న నియోనాటల్ కేర్ యూనిట్ ను స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్గా అప్గ్రేడ్ చేయాలని, కంభం ఆసుపత్రిలో డాక్టర్ పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ప్రస్తుతం నియోజకవర్గం లోని పలు గ్రామాలలో 500 అడుగుల కంటే లోతులో ఉన్న బోర్వెల్స్ మాత్రమే పనిచేస్తున్నాయని, వేసవిని దృష్టిలో పెట్టుకుని అన్ని బోర్వెల్స్ కు మరమ్మతులు చేయాలని, భూగర్భ నీటిమట్టాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ వివిధ భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులను తన ఎంపీ ల్యాడ్స్ నుంచి కేటాయిస్తానని, ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు చెప్పారు. దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ గతంలో దర్శిలోని ప్రభుత్వ ఆసుపత్రికి మదర్ బ్లడ్ బ్యాంక్ గా చీరాల ఉండేదని, కొత్త జిల్లా ఏర్పడిన దృష్ట్యా మదర్ బ్లడ్ బ్యాంకును కూడా ప్రస్తుత జిల్లాలోనే అనుసంధానం చేస్తే బాగుంటుందని అన్నారు. దర్శి ఆసుపత్రిలో తాత్కాలిక మార్చురీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్.ఏ.పి. ప్రాజెక్టులోని ఫిల్టర్ బెడ్లు దెబ్బతిన్నందున వాటిపై దృష్టి పెట్టి సరి చేయించాలని కలెక్టర్ ను కోరారు. ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ వేసవిలో తమ ప్రాంతంలో మంచినీటికి తీవ్ర ఎద్దడి ఉంటుందన్నారు. ఈ దృష్ట్యా ఇప్పటినుంచే అలాంటి గ్రామాలను గుర్తించి తాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయించడంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ను కోరారు. దోర్నాలలోని గిరిజనుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి అవసరమైన విధులను కేటాయించి నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని మంత్రిని కోరారు.

ఎర్రగొండపాలెం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాత్ ల్యాబ్ ఏర్పాటు చేయటానికి దాతలు సుముఖంగా ఉన్నారని, ఇందుకు అవసరమైన భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, ఎస్సి కార్పోరేషన్ ఈడి అర్జున్ నాయక్, ఏ.పి.ఎస్.డబ్ల్యు.ఆర్.ఈ.ఐ.ఎస్. కో ఆర్డినేటర్ జయ, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, టి వెంకటేశ్వర్లు, సూరిబాబు, ఇరిగేషన్ ఎస్.ఈ. వరలక్ష్మి, ప్రాజెక్ట్స్ ఎస్ఈ బాల మురళీ మోహన్, ఆర్.డబ్ల్యు.ఎస్, ఎస్ఈ (ఇంచార్జ్) బాల శంకరరావు, రిమ్స్ సూపరింటెండెంట్ జమున, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం






6 కోట్ల 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాలికల నూతన వసతి గృహాలకు బుధవారం ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఒంగోలు నగరంలో రూ.30 కోట్ల రూపాయల వ్యయంతో విద్యార్థుల కోసం వసతి గృహాలను నిర్మిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం బాలికల వసతి గృహాన్ని 6 కోట్ల 15 లక్షలరూపాయల వ్యయంతో నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని వసతి గృహాలకు 143 కోట్ల రూపాయల వ్యయంతో మరమ్మత్తులు చేస్తున్నామన్నారు. బాలురకు కూడా వసతి గృహం నిర్మిండానికి ప్రస్తుతం తూర్పుపాలెంలో ఉన్న స్థలాన్ని పాఠశాలకు దగ్గరకు ఎక్సేంజ్ చేసేలా చర్యాలు తీసుకుంటామన్నారు. హాస్టల్ పిల్లల భద్రత, ప్రాంగణంలో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. హాస్టల్ పిల్లలకు అవసరమైన దుప్పట్లు, పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు చెల్లించామన్నారు. ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోందన్నారు. జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో కూడా నూతన హాస్టల్స్ నిర్మాణం చేపడుతోందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ వసతి గృహంలో 600 మంది విద్యార్థినులకు వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ఒక సంవత్సరంలోగా నిర్మాణం పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కలెక్టరు, మేయర్ మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాడని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, ఎస్సీ కార్పోరేషన్ ఈడి అర్జున్ నాయక్, ఏ.పి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి. ఈఈ భాస్కర బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతా నియమాలు పాటించడం మనందరి బాధ్యత







ఊపి ప్రారంభించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ వాక్ థాన్ పట్టణ పురవీధుల గుండా చర్చి సెంటర్ వరకు సాగింది. ఈ వాక్ థాన్ లో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, డి.టి.సి ఆర్. సుశీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మన భద్రత కోసం ఏర్పాటు చేసిన నియమాలను మనందరం పాటించాలన్నారు. నిబంధనల మేరకు మాత్రమే వాహనాల్లో ప్రయాణించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. రహదారులపై ప్రమాదాలకు కారణమవుతున్న గుంటలకు రాష్ట్ర ప్రభుత్వం మరమ్మతులు చేయించిందన్నారు. ఎంపీ మాట్లాడుతూ, రహదారి ప్రమాదాల్లో గాయపడిన వారిని తక్షణం ఆస్పత్రికి తరలించి చికిత్స అందించాలన్నారు. రహదారి ప్రమాద బాధితులను ఆస్పత్రులకు తరలించిన వారికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను కూడా అందజేస్తోందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరమన్నారు. అందుకే నిబంధనల ప్రకారం వాహనాలు నడపాలని చెప్పారు. వాహనం నడుపుతున్న వారు తనపై కుటుంబ సభ్యులు ఆధారపడిన విషయాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఈ నెల రోజుల పాటు వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలకు రహదారి భద్రత పై అవగాహన కల్పించడం జరగుతుందన్నారు. జిల్లా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ, రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సీట్ బెల్ట్, హెల్మెట్ వినియోగం తప్పనిసరి అన్నారు. డి.టి.సి. సుశీల మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఈ నెల రోజుల పాటు అవగాహన కల్పించేలా ప్రణాళిక రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, ఇతర ప్రజా ప్రతినిధులు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళలకు మత్తుమందు ఇచ్చి.. దొంగతనాలు చేసున్న కిలాడీ లేడి అరెస్టు

ఆభరణాల షాప్ల్లో బంగారం కొనడానికి అని వెళ్ళి దొంగతనాలు చేస్తున్న మహిళను అరెస్టు చేసి ఆమె వద్ద నుండి బంగారం, ఆమె వాడిన టాబ్లెట్లను బుధవారం స్వాదీనం చేసుకున్నారు. ఒంగోలు మండలం దేవరంపాడు గ్రామంలోని బాలాజీ నగర్లో గంటా ఎలిశమ్మ అలియాస్ నందం సుజాత గతంలో విజయవాడలో ఒకచోరి కేసులో అరెస్ట్ అయి జైలుకు వెళ్లి వచ్చింది. ఆమె టీవిలో వస్తున్న ఒక టీవీ సీరియల్ చూసి నిద్రమాత్రలు ఇచ్చి సులువుగా దొంగతనాలు చేయవచ్చని నిర్ణయించుకొని ఆమె ఆరోగ్యం బాగాలేక మానసిక డాక్టర్ని కలిసి చికిత్స తీసుకుని, నిద్ర పట్టడానికి నిద్ర మాత్రలు ప్రిస్క్రిప్షన్ తీసుకొని, సదరు ప్రిస్క్రిప్షన్ ద్వారా మత్తు మాత్రలను తీసుకుంది. పెళ్లిళ్లకు, కార్యక్రమాలకు వెళ్ళినప్పుడు ఒంటరి వఅద్ధ మహిళలని టార్గెట్ చేసి వారికి మాయమాటలు చెప్పి వారితో తెలిసినా మహిళగా మెలిగి వారికి నమ్మకం వచ్చేలా ఒకటి రెండు రోజులు వారి ఇంటికి వెళ్ళి వారికి ఆ మత్తు మాత్రలను ఎక్కువ మోతాదులో కూల్ డ్రింక్స్లో కలిపి వారికి ఇచ్చి వారు నిద్రపోయ్యాక వారి వంటి మీద ఉన్న బంగారు వస్తువులు దొంగతనం చేసుకొని పోతుంది. బంగారు షాప్లలో బంగారం కొనడానికి అని వెళ్ళి దొంగతనాలు చేస్తుంది. ఈ క్రమంలో ముద్దాయి టంగుటూరు, కొత్తపట్నం, ఒంగోలు తాలూకా, ఒంగోలు 1 టౌన్, ఒంగోలు 2 టౌన్, ఎన్జి పాడు, కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్ల పరిధిలో మత్తు ఇచ్చి 9 దొంగతనాలు, బంగారు షాప్లలో 2 దొంగతనాలు చేసినది. ఈ కేసుల్లో ఇద్దరు వఅద్ధ మహిళలు మరణించారు. అయితే ఇటువంటి కేసులను ఎంతో ప్రతిస్టాత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ నేరాలు జరుగుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించి, తన స్వీయ పర్యవేక్షణలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, సింగరాయకొండ సిఐ సిహెచ్ హజరత్తయ్య ఆధ్వర్యంలో టంగుటూరు ఎస్సై వి నాగ మల్లేశ్వరరావు, సింగరాయకొండ ఎస్సై బి మహేంద్రలతో నేరం జరిగిన తీరుని బట్టి లోతైన దర్యాప్తు చేయించారు. ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి గాలించగా టంగుటూరు ఎస్సై నాగ మల్లేశ్వరరావు ఒంగోలులోని బాలాజీ నగర్ వద్ద ముద్దాయిని అరెస్ట్ చేసి ఆమె వద్ద నుండి రూ. 35 లక్షలు విలువ గల 460 గ్రాముల బంగారు ఆభరణాలు, నేరానికి వాడిన మత్తు మందులు కలిగిన 10 టాబ్లెట్స్ గల 7 షీట్లు, మరో 10 టాబ్లెట్స్ గల 5 షీట్లు స్వాదీనం చేసుకున్నారు. దర్యాప్తులో సదరు బంగారంలో కొంత ఒంగోలు, పొదిలి, ఇంకొల్లు, అద్దంకిలలో తాకట్టు పెట్టి ఉన్నట్లు తేలింది. ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో అత్యంత ప్రతిభ కనపరిచిన ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, సింగరాయకొండ సిఐ సిహెచ్ హజరత్తయ్య, టంగుటూరు ఎస్సై వి నాగ మల్లేశ్వరరావు, సింగరాయకొండ ఎస్సై బి మహేంద్ర, ఏఎస్సై షేక్ మహబూబ్ బాష, హెడ్ కానిస్టేబుళ్లు రమేశ్ బాబు, తిరుపతి స్వామి, వెంకటరావు, శ్రీనివాసరావు, కానిస్టేబుళ్లు ఖాదర్ వలి, నాగార్జున, శివ కుమారి, హోంగార్డు ప్రసన్న కుమారిలను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.




## బహిరంగ ప్రదేశాల్లో మత్తు కలిగించే పదార్థాలు, పానియాలు అమ్మటం నిషేధం

ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 22)

ఈ మధ్య కాలంలో విచ్చలవిడగా ఎక్కడబడితే అక్కడ మత్తు కొసమని అమాయక ప్రజలు మత్తు తాగి ప్రాణం మీదకు తెచ్చుకుంటున్నారు. లైసెన్సులు ,బిల్లులు లేకుండా బెల్లం అమ్మడం వలన బెల్లము ద్వారా నాటు సారాయి తయారీ జరుగుతోంది. నాటు సారాయి వలన ప్రజా ఆరోగ్యము దెబ్బ తినుట వలన నవోదహాయం-2లో భాగముగా బెల్లము ఒక వ్యక్తి కి ఎక్కువగా అమ్మిన వారి వివరములు బుక్ నందు నమోదు చేసి వారి వివరములు తెలియజేయాలన్నారు. సదరు బెల్లం కొన్న వారి వివరములు సెల్ నం విధిగా ఒక రిజిస్టర్లో కిరాణా షాపుల వారు నమోదు చేయాలన్నారు. మీరు ఇందుకు భిన్నముగా ప్రవర్తిస్తే మీపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కిరాణా షాపుల యజమానులకు సూచించారు.

## సెగ్గంకు బీజేపీ పార్టీ పగ్గంపై హర్షం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 22)

సెగ్గం శ్రీనివాసరావు ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ పగ్గం చేపట్టడం పట్ల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర యస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పెములమోజీ, బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వీర భద్రాచారి హర్షం వ్యక్తం చేశారు. బుధ వారం బీజేపీ కార్యాలయంలో ఆయనను కలసి వారు అభినందించారు. అనంతరం మోజీ మాట్లాడుతూ నూతన అధ్యక్షుడు నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింతగా బలోపేతం కాగలదని అన్నారు. వీర భద్రాచారి మాట్లాడుతూ ప్రజల్లో మోడీ నాయకత్వంలో బీజేపీ పాలనలో ప్రగతి పథంలో దేశం, రాష్ట్రం ముందుకు పరుగులు తీస్తున్న తరుణంలో జిల్లాలో సెగ్గం శ్రీనివాసులు అందరి సహకారంతో పార్టీని నడిపిస్తారన్న విశ్వాసం ఉందన్నారు.

## ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 22)

నూతనంగా ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా కార్యవర్గం ఎన్నికైంది. ఈ నెల 22న మర్యాద పూర్వకంగ జిల్లా కలెక్టర్ తమీం అన్సరియని కలిసారు. కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు పిన్నిక మధుసూదన్ రావు, కార్యదర్శి ఆర్. వాసుదేవరావు, కార్యవర్గ సభ్యులు వైస్ ప్రెసిడెంట్లు ఏవి రవిశంకర్, ఎన్ వి బి రాజేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామశర్మ, ట్రెజరర్ ఉతకొల్లు శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీలు కే కిషోర్ కుమార్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరు వై. ప్రశాంత్ నాయుడు, కల్లెక్టరాటే అధ్యక్షులు సాయి శ్రీనివాస రావు, దర్శి డివిజన్ అధ్యక్షులు శ్రవణ్ కలవటం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ అభినందనలు తెలియజేసి రెవిన్యూ శాఖ సంబంధించిన విందులో పాల్గొన్నారు. ఉతేత్తజంగా పని చేయమని జిల్లా ని రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉంచేవిధంగా పరిపాలన సకరించవలసినదిగా కోరారు. అలాగే రెవిన్యూ ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తామని తెలిపారు.

## మిక్లింపేట వద్ద వ్యక్తి దారుణ హత్య

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 22)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం మిక్లింపేట వద్ద దారుణ హత్య చోటు చేసుకున్న సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. స్టీల్ సామాన్ల వ్యాపారిని ఎనిమిది మంది రెండు కార్లలో అటకాయించి హత్య చేసినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు బుచ్చి మండలం చెల్లాయి పాలెంకు చెందిన దేవల రమేష్గా పోలీసులు గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు, సిఐ సురేంద్రబాబు కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది.

# సమస్యలు పరిష్కరించాలి

## మంత్రి గొట్టిపాటితో భేటీ అయిన తెలుగునాడు కార్మిక సంఘం నేతలు





**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జనవరి 22)**

తమ సమస్యలు పరిష్కరించాలంటూ తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం నేతలు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తో భేటీ అయ్యారు. సచివాలయంలో బుధవారం జరిగిన వీరి భేటీలో పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. సచివాలయాల పరిధిలో ఉన్న సుమారు 7,400 మంది గ్రేడ్ 2 జూనియర్ లైన్‌మెన్‌లను విద్యుత్ శాఖలో విలీనం చేయడంతో పాటు నాలుగు డిస్కంలను ట్రాన్స్‌కో పరిధిలోకి తీసుకు రావాలని సంఘం నేతలు కోరారు. అదే విధంగా విద్యుత్ శాఖలోని కాంట్రాక్ట్ కార్మికులకు కూడా శాఖాపరంగానే జీతాలు అందించాలని విన్నవించారు. పని ఒత్తిడిని అధిగమించే విధంగా ఉద్యోగులకు విధులు కేటాయింపు జరగాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన నిధుల నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ కు గత ప్రభుత్వం చెల్లించిన రూ.25,000 కోట్లను కూడా తిరిగి సంస్థలో జమ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వీటితో పాటు కొన్ని శాఖాపరమైన సమస్యలను కూడా పరిష్కరించాలని మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకెళ్లారు. తెలుగునాడు కార్మిక సంఘం నేతల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి గొట్టిపాటి... సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని కార్మిక సంఘం నేతలకు హామీ ఇచ్చారు. విద్యుత్ శాఖకు చెందిన ఉద్యోగులు తుఫానులు, వరదలు., ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయంలో వెలకట్టలేని సేవలు చేశారని వారిని అభినందించారు. అదే విధంగా గత ఎన్నికల సమయంలోనూ విద్యుత్ శాఖ ఉద్యోగులు మంచిగా విధులు నిర్వహించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పర్వతనేని సాంబశివరావు, ఎమ్.శ్రీరామమూర్తి, వెంకటేశ్వరరావు పలువురు నేతలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**మంత్రి గొట్టిపాటిని కలిసిన ఆక్వా రైతులు... :** అధిక లోడ్ తో పాటు ట్రాన్స్ ఫార్మర్ రుసుములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలంటూ పలువురు ఆక్వా రైతులు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను బుధవారం సచివాలయంలో కలిశారు. తమ సమస్యలను మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి గొట్టిపాటి... వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి... ఆక్వా రైతుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కామిరెడ్డి ఈశ్వరరావు, డీవీవీఎస్ చౌదరితో పాటు పలువురు ఆక్వా రైతులు పాల్గొన్నారు.

## మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలి

### ఏఐటీయూసీ నగర సమితి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 22)**

జిల్లాలోని విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ నగర సమితి ఆధ్వర్యంలో ఎస్ఈ కె. వెంకటేశ్వర్లుని కలసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎస్సీ స్పందిస్తూ ప్రధానంగా ఎస్కో అకౌంట్ ద్వారా జీతాలు అందించేలా చర్యలు తీసుకుంటామని ఈపీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగాకట్టే విధంగా కాంట్రాక్టర్ల తోటి యూనియన్ నాయకులతో మీటింగ్ చేయించి, తమ పరిధిలోని సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతినెల మొదటి వారంలో వేతనాలు చెల్లించేలా హామీ ఇచ్చారు. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నగర నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కె సిద్దయ్య, నాగార్జునరెడ్డి, దత్తు మాణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు విరుద్ధంగా వస్తే వాహనాలు సీజ్

### మద్దిపాడు ఎస్ఐ శివరామయ్య





**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జనవరి 22)**

వెల్లంపల్లి గ్రామం, తాళ్లూరు రోడ్‌లో ఉన్న కొలచిన కోట, దొడ్డవరం, తెల్లపాడు, తాళ్లూరు మండలాల నుంచి మద్దిపాడు మండలంలోకి వచ్చే ప్రజలు అందరూ కూడా వేల్లంపల్లి గ్రామం దగ్గర నుంచి ఆపోజిట్ డైరెక్షన్లో మద్దిపాడు వచ్చే క్రమంలో యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు కోల్పోయి అవకాశముందని మద్దిపాడు ఎస్సై శివరామయ్య హెచ్చరించారు. అదేవిధంగా మీ కుటుంబం అంతా కూడా చిన్నాభిన్నం అయ్యే అవకాశం ఉంది. కావున ప్రతి ఒక్కరు కూడా వేల్లంపల్లి నుంచి మద్దిపాడుకు వచ్చే రూట్లో రాంగ్ రూట్లో రాకుండా గుండ్లపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద యు టర్న్ తీసుకుని క్షేమంగా మీ యొక్క గమ్యానికి చేరాలని మద్దిపాడు పోలీస్ వారి తరఫున తెలియజేస్తున్నామని ఎస్సై శివరామయ్య విజ్ఞప్తి చేశారు. అలాకాకుండా ఎవరైనా ఆపోజిట్‌లో వచ్చినట్లయితే కచ్చితంగా వాళ్ళ యొక్క వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా గట్టిగా కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలు మొత్తం కూడా ప్రజల శ్రేయస్సు కోరి మాత్రమే చేయడం జరుగుతుందని వివరించారు.

## అగ్నిప్రమాద బాధితునికి అండగా అరుణాచల ఫౌండేషన్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 22)**

బాపట్ల జిల్లా బాపట్ల టౌన్ నరాల శెట్టి వారి పాలెంలో ఇటీవల కాలంలో అగ్ని ప్రమాదం జరిగి ఇంట్లో ఉన్న వస్తువులు బట్టలు కూడా కాలిపోయి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న టాక్సీ డ్రైవర్ షేక్ వలి కుటుంబానికి అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ వారు మేమున్నము మీ వెంట అంటూ వలికి భరోసా ఇచ్చి బాపట్ల జిల్లా క్రైమ్ డిఎస్పి జగదీష్ నాయక్ చేతుల మీదగా షేక్ వలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం క్రైమ్ డిఎస్పీ జగదీష్ నాయక్ మాట్లాడుతూ అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరిని అభినందించారు. ఆపదలో ఉన్నవారికి మేమున్నాము అని ఒక భరోసా ఇవ్వటం చాలా మంచి వ్యక్తిత్వం అని అందరూ ఇదే వ్యక్తుత్వం కలిగి ఉండాలి అని ఆయన అన్నారు. అలాగే అరుణాచలేశ్వర ఫౌండేషన్ ఫౌండర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు మా అరుణాచలేశ్వర ఫౌండేషన్ సభ్యులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారిని అందుబాటులో ఉన్న ఫౌండర్స్ కూడా ఆదుకోవాలని ఆదుకోవాలని అనిల్ కోరారు. ఈ కార్యక్రమంలో చందనం మధుబాబు, చందనం రాజేష్, కొండపాటూరి అనిల్ కుమార్, షేక్ షౌకత్ అలీ, వైయస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు కళ్ళల్లో కన్నీరు.....!

## పండించిన పంటను కొనే నాథుడే లేడు...!!

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 22)**

ఆరుగాలం పండించిన పంటను కొనే నాథుడు లేక రైతన్నలు అల్లాడిపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు దగ్గర నుండి ప్రతి గింజ కొనుగోలు చేస్తాము అని చెప్పుతున్నారే తప్ప ఆచరణలో అది సాధ్యం కావటం లేదు. జిల్లాలో 1,50,000 ఎకరాలలో వరి పంట సాగు చేశారు. వరి నారు పోసిన దగ్గర నుంచి ధాన్యం నూర్పిడి జరిగే వరకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని అప్పులు చేసి పంట పండిస్తే చివరికి ఆ ధాన్యం కొనే నాథుడే లేదు. మిల్లర్లు దళారులను అడ్డుపెట్టుకుని తక్కువ ధరకు కొనుగోలు చేసి వారు మాత్రం ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకుంటున్నారు. ఇటీవల కాలంలో ఒక రైతు ఒక మిల్లులో తేమ శాతం చూపిస్తే 14%, మరొక మిల్లులో 15%, ఇంకొక మిల్లులో 16%గా చూపించారు. అదే ధాన్యం మరల నాలుగు రోజుల తరువాత తేమ శాతం 23% అంటున్నారు అని రైతులు తీవ్ర అసహనం వ్యక్త పరుస్తున్నారు. 17% ఉంటే రూ 1740 ఇస్తున్నారు అని, 17% కంటే ఎక్కువ చూపించి రూ 1300 రైతులకు చెల్లిస్తున్నారు. జిల్లాలో 20 రోజుల నుండి రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ఆపేసారు. ఇదే అదునుగా భావించి మిల్లర్లు రైతుల వద్ద నుండి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు.కొన్న తరువాత ఏదో ఒక సాకుతో మీ ధాన్యం తేమ శాతం ఎక్కువగా ఉంది, లేకుంటే మసరగా ఉన్నాయి అని కోత విధిస్తున్నారు అని రైతులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది అనే ఉదేశ్యంతో వరుసగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ రైతులకు అండగా ఉండాలి అని అధికారులను ఆదేశిస్తుంది. అందులో భాగంగానే ముందుగానే ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయటంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యానికి 48గంటలలోనే గిట్టుబాటు ధరణు రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేశారు. ఇప్పుడున్న పరిస్థితులలో ఒక్క ధాన్యం గింజ కొనటం లేదని, అప్పు చేసి పండించిన పంటను ఏమి చేయాలి అని రైతులు అంటున్నారు. కొన్ని చోట్ల టార్పిన్ పట్టాల్తో కప్పి ఉంచారు. జిల్లాలో 50 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ధాన్యం తీసికుంటే మిగతా ధాన్యం పరిస్థితి ఏంటని, పంట సాగుకు కాలువల ద్వారా అందిన నీళ్ల ప్రకారం పంటలు వెనక ముందుగా పండుతాయి అని తెలిపారు.ఏది ఏమైనప్పటికి సంబంధిత అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలి అని రైతన్నలు వేడుకుంటున్నారు.





## సముద్రంలో ప్రమాదవశాత్తు చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించిన జనసేన నాయకులు






**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 22)**

మండలంలో తిమ్మపాలెం, శివన్నపాలెం గ్రామాల్లో బుధవారం జనసేన పార్టీ నాయకులు పర్యటించి ప్రజల యొక్క సమస్యలు తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా ఇటీవల కాలంలో పాకల సముద్రంలో ప్రమాదవశాత్తు చనిపోయిన నోసిన మాధవ, నోసిన జెస్సిక కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది అని జనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు మండలం జనసేన పార్టీ నాయకులు యలమందల మాల్యాద్రి, పత్తిపాటి మాధవరావు, గోగన చిన్నబాబు, నల్లపు బ్రహ్మయ్య, బిరుదుల దానయ్య, ఖాజావలి, తిరుమలరెడ్డి, చిన్న పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 22)**

గురువారం ఉదయం 09.00గంటల నుండి సాయంత్రం 05.00గంటల వరకు 11కేవీ ఆత్మకూరు ఫీడర్ కు కరంట్ సరఫరా ఆపివేయబడుతుందన్నారు. మన్నేటికోట (పాత , కొత్త ) గ్రామాలు,ఆత్మకూరు, కుమ్మరపాలెం గ్రామాలకు కరంట్ ఉండదు. కావున సదరు విషయాన్నీ ప్రజలందరూ గమనించి విద్యుత్ డిపార్ట్మెంట్ వారితో సహకరించగలరని ఉలవపాడు ఎలక్ట్రిసిటీ ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ ఇంజనీర్ పి శ్రీనివాసరావు తెలియజేశారు.



# నిరుద్యోగం పెంచుతున్న మోడీ ప్రభుత్వం

# నిరుద్యోగ భృతి ఇవ్వని చంద్రన్న ప్రభుత్వం

## ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్ కరుణానిధి



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 22)**

కేంద్రంలో నరేంద్ర మోడీ ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా దేశవ్యాప్తంగా నిరుద్యోగతను పెంచి పోషిస్తున్నారని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్. కరుణానిధి విమర్శించారు. అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ యర్రగొండపాలెం నియోజకవర్గ మహాసభ బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన కరుణానిధి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో ఘోరంగా విఫలం కావడంతో పాటు నిరుద్యోగం రికార్డ్ స్థాయిలో పెంచుతున్నారని, సమగ్ర యువజన విధానం ద్వారా నిరుద్యోగ సమస్య నిర్మూలించవచ్చని అన్నారు. ధనవంతుల సంపద పున పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వంతో రాయితీలు తీసుకొని కోట్లాది రూపాయలు ప్రజల సొమ్మును దోచుకుంటున్న ధనవంతుల సంపదను ప్రజలకు పంపిణీ చేయాలని నినాదంతో ఏవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రచార నిర్వహిస్తామని తెలిపారు. మోడీ విధానాల ద్వారానే కార్పొరేట్లు రోజురోజుకి కోట్లాది రూపాయలు ఆదాయం పొందుతున్నారని విమర్శించారు. ధనవంతులకు బ్యాంకు రుణాలు రుణమాఫీ చేస్తూ ప్రజలపై భారం మోపడం సిగ్గుచేటు అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ చేసి అక్కడ భర్తీ చేసే ఉద్యోగాల్లో 26 జిల్లాల నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయలతో అమరావతి అభివృద్ధి చేస్తున్నారని, రాజధాని అన్ని ప్రాంతాల ప్రజలకు సంబంధించింది కాబట్టి అక్కడ భర్తీ చేసే ఉద్యోగాలు కూడా అందరికీ భాగస్వామ్యం ఉండాలని, గతంలో హైదరాబాద్ ఫ్రీ జోన్ కావడం ద్వారా రాష్ట్రవ్యాప్త నిరుద్యోగులకు లబ్ధి చేర్కూరిందని తెలిపారు. జనవరి 26న ఒంగోలులో జిల్లా మహాసభ జరుగుతుందని ఈ మహాసభలో సమగ్ర యువజన విధానం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ప్రభుత్వ రంగ సంస్థలపరిరక్షణ, ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల నూతన నోటిఫికేషన్ల, వివిధ అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. అనంతరం యర్రగొండపాలెం నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్ గా యద్దనపూడి కోటయ్య, కో కన్వీనర్లుగా కే వెంకటేశ్వర్లు, టి శ్రీను, మెంబర్లుగా వై యేసుబాబు, డి ఆదిత్యలను ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు డి శ్రీనివాస్, కెవికృష్ణ గౌడ్, టీసీఎచ్ చెన్నయ్య, బాణాల రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా రాజీనామా డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ మహా పాదయాత్ర




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 22)

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌ని అవమానించేలా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఒంగోలు బాపూజీ షాపింగ్ కాంప్లెక్స్ నుంచి ఒంగోలు జిల్లా కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర జరిగింది. ఈ కార్యక్రమం ఒంగోలు ట్రంక్ రోడ్ మీదుగా కొనసాగింది. డీసీసీ అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**కేంద్ర హెూం మంత్రి రాజీనామా డిమాండ్ :** ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు, ఆయన నిర్మించిన రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల భారతీయులకు ప్రయోజనం కలిగింది.

రాజ్యాంగంలో ఇచ్చిన మౌలిక హక్కులు ప్రతి భారతీయుడి హక్కులను రక్షిస్తున్నాయి. అయితే, అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అంబేద్కర్ గారి గొప్పతనాన్ని అవమానించేవిగా ఉన్నాయి. అందుకే ఆయన వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. డాక్టర్ అంబేద్కర్ చిన్న రాష్ట్రాల ద్వారా సుస్థిర పరిపాలన సాధ్యమని విశ్వసించారు. ఈ సిద్ధాంతాన్ని అనుసరించి రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ, ఆంధ్ర ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంది. అయితే, బీజేపీ ఈ హెూదాను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది" అన్నారు.

**కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు :** కొండపి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీపతి సతీష్, సంతనుతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త పాలపర్తి విజేష్ రాజ్, అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ అధ్యక్షుడు, దర్శి నియోజకవర్గ సమన్వయకర్త కైపు వెంకట కృష్ణారెడ్డి, జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ మన్నం ప్రసన్న రాజు, కాంగ్రెస్ నాయకులు షేక్ రసూల్, తుమ్మల సుబ్బారావు, గోరంట్ల కోటేశ్వర రావు, కాకర్లపూడి వేణు, వస్తవాయి శ్రీనివాస రాజు, వెల్పుల వెంకటేశ్వర్లు, దాసరి రవి, నట్టే సుబ్బారావు, గురు బాబు, బొద్దు సతీష్, వెల్పుల రాజశేఖర్, కొమ్మూరి రమేష్ తదితరులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ప్రతిజ్ఞ :** డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు న్యాయం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ తెలిపింది.

# సోలార్ ఏర్పాటుతో విద్యుత్ బిల్లులు ఆదా

దర్శి ఈఈ శ్రీనివాసులు





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జనవరి 22)

తక్కువ ఖర్చుతో ప్రతి ఇంటి పైన సోలార్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులు ఆదా చేసుకోవచ్చు అని విద్యుత్ శాఖ దర్శి డివిజన్ పాలగిరి శ్రీనివాసులు అన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి దత్తత తీసుకున్న రామాయపాలెం గ్రామంలో ప్రధానమంత్రి సూర్య గర్ సోలార్ పథకం వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం రాయితీ పై 1 కిలో వాట్స్ యూనిట్ కి 30వేలు, 2 కిలో వాట్స్ యూనిట్ కి,60 వేలు, 3 కిలో వాట్స్ యూనిట్ పైన వాటికి రూ.78 వేలు రాయితీస్తుందన్నారు. మొత్తం విలువ 2,లక్షలు ఉంటుందని అన్నారు. రాయితీ పై వచ్చే ఈ పథకం కావాల్సిన వారు స్థానిక విద్యుత్ శాఖ సిబ్బందిని లేదా సూర్య గర్ వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. ఈ పథకం పై సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో,ఈ ఈ పాలగిరి శ్రీనివాసులు, ఏఈ సుబ్బారెడ్డి, మర్రిపూడి లైన్ ఇన్స్పెక్టర్ అంకయ్య, రామయపాలెం సర్పంచ్ మలసాని బుజ్జి, సిబ్బంది, మహేంద్ర, కొండలు, దస్తగిరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వ్యావహారిక భాషోద్యమ వైతాళికుడు గిడుగు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 22)



వ్యావహారిక భాషా ఉద్యమ పితామహుడు గా ప్రసిద్ధి గాంచిన గొప్ప సాహితీవేత్త, సాహిత్య వ్యాసంగంలోనూ, నూతన విద్యా రంగంలోనూ, గ్రాంథిక భాషను వాడకుండా వ్యవహారిక భాషను వాడాలన్న మహెూద్యమానికి ప్రాణం పోసిన వాడు గిడుగు అని డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ అన్నారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా గ్రంథాలయంలో ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు 85వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. సభకు డాక్టర్ నూనె అంకమ్మరావు అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా, వక్తగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ వాడుక భాషోద్యమానికి సారధ్యం వహించి, వాడుక భాషలోనే ప్రజల వ్యవహారాలన్ని జరగాలని లక్ష్యంగా చేసుకుని, దానికోసం గ్రాంథిక భాషావాదులతో తగవులు పడి చివరకు విజయాన్ని సాధించిన వైతాళికుడు గిడుగు అని అన్నారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, కార్యదర్శి కుర్రాప్రసాద్ బాబులు వ్యవహారిక భాషా గొప్పతనాన్ని గురించి వివరిస్తూ "స్వభాష స్వగృహం వంటిది" స్వేచ్ఛగా మనము మన ఇంట్లో వున్న ప్రతి వస్తువు ఎక్కడ ఏమూల వున్నదో చీకటి లోనైనా తెలుసుకోగలిగినట్లే స్వభాషలో మన అభిప్రాయాలు మన ఊహలు స్వేచ్ఛగా తెలియజేయగలరు" అని గిడుగు వారి భావాన్ని సంయుక్తంగా వెల్లడించారు. అనంతరం విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఉపన్యసిస్తూ పుట్టుకతోనే కొందరు, మరి కొందరు పరిస్థితుల ప్రభావం వల్ల గొప్పవారు అవుతారని, కానీ గిడుగు వారు స్వయంకృషితోనే వ్యవహారిక భాషోద్యమ పితామహుడయ్యారని కితాబిచ్చారు.మరో విశిష్ట అతిథిగా విచ్చేసిన నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి మాట్లాడుతూ వ్యవహారిక భాష తల్లివలె నాకు ప్రేమ పాత్రం, ప్రాచీనాంధ్ర భాష మూలపుటమ్మ వలె నాకు పూజ్యురాలు అని రామమూర్తి మాటల్ని ఉటంకించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గిడుగు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యువ కవయిత్రులు బండారు సునీత, యన్ నాంచారమ్మ, బాపట్ల రేఖ, యువకవి కందుల మధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మిడసల మల్లికార్జున రావు, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పూర్వ చైర్ పర్సన్ చెరుకూరి భారతి, బొమ్మరిల్లు పి రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నూకతోటి శరత్ బాబు, బీరం అరుణ, జర్నలిస్టు రాము శర్మ, ఓరుగంటి ప్రసాద్, విశ్రాంత సంయుక్త కలెక్టర్ పి పేరయ్య, ధేనువకొండ సుబ్బారావు, నర్సింగోలు, శ్రీనివాస్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కావలిలో రహదారి భద్రత మాసోత్సవాలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 22)

కావాలి పట్టణంలో బుధవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమాన్ని రవాణా శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే దగ్గు మాటి. వెంకట కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం పట్టణంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. రహదారుల భద్రతపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ వాటర్ ట్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 22)

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని శ్రీ సాయి బాలాజీ నగర్ నందు నూతన ఎన్ఏపి సాగర్ వాటర్ ట్యాంకును మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బుధవారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రజలకు ఆయన ట్యాంపు ద్వారా నీటిని బిందెలకు పట్టి అందజేశారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ ప్రజల నీటి కష్టాలు తీర్చడం తన బాధ్యత అన్నారు. ఏ కష్టం వచ్చినా తనుక నేరుగా తెలియజేయాలని ఆ ప్రాంత ప్రజలకు సూచించారు. రాబోయే వేసవిలో నీటి కష్టాలు తీర్చడానికి ట్యాంకు ఎంతగానో ఉపయోగపడతుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొదిలి నగర పంఛాయతీ కమిషనర్ పి శ్రీనివాసులు, పొదిలి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మాజీ శివాలయం ట్రస్టు బోర్డు ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ ఎంపిటిసి సభ్యులు సయ్యద్ ఇమాంసా, యాసీన్, ముని శ్రీనివాసులు, నాగంపల్లి వైస్, మహిళా నాయకురాళ్లు షహనాజ్, మెహరున్నీసా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.







# న్యూ అంబేద్కర్ నగర్‌లో డ్రైనేజీ కాలువల పూడికతీత కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 22)

మండల కేంద్రమైన ఉలవపాడు పంచాయతీ న్యూ అంబేద్కర్ నగర్‌లో సర్పంచ్ యం నాగలక్ష్మి, కార్యదర్శి కె. వీరయ్య ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుంచి డ్రైనేజ్ కాలువల పూడికతీత కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యదర్శి వీరయ్య మాట్లాడుతూ డ్రైనేజీల్లో వ్యర్థాలు నిల్వ ఉండి దోమలకు, క్రిములకు కేంద్ర బిందువుగా ఉండడంతో దోమల కాటు వలన ప్రజలు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ మొదలైన అనేక రోగాల బారిన పడుతున్నారని వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య కార్మికులచే ఈ డ్రైనేజ్ పూడిక తీత కార్యక్రమం చేపట్టటం జరిగిందని ఆయన తెలియజేశారు. ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తున్నందుకు పంచాయతీ సర్పంచ్ యం నాగలక్ష్మి, కార్యదర్శి కె వీరయ్యకు ప్రజలు అభినందనలు తెలిపారు.

# ప్రజల పక్షాన నిలిచిన పత్రిక షణ్ముఖ వెలుగు దినపత్రిక

కూటమి నేతలు





(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 22)

షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రజల పక్షాన నిలవడంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, పార్టీలకు అతీతంగా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ,అక్రమాలకు అన్యాయాలను వెలుగులోకి తెచ్చి పార్టీలకు అతీతంగా అతీతంగా నడిచి ప్రజలకు భరోసా కల్పించడంలో వెలుగు దినపత్రిక ముందు ఉండాలని కూటమి నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల యువత అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు, మెంట నరసింహారావు, గోపాలపురం టిడిపి నాయకులు అంచురి వెంకటరెడ్డి, పత్తు మస్తాన్, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, తడిక మల్ల సుబ్బారావు, జనసేన నాయకులు సంధాని, వాయినేని రాఘవ, మాలపాటి వెంకటేశ్వరరెడ్డి, షేక్ చిన్న హజరత్, పామూరు, గోపాలపురం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ బుజ్జి బ్రదర్స్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ సమావేశం

(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 22)

కోయిలంపాడు గ్రామపంచాయతీలోని సచివాలయంలో గ్రామపంచాయతీ అభివృద్ధి పనుల మీద పంచాయతీ వార్డు సభ్యులతో కలిసి బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోను చంద్రశేఖర్‌రెడ్డి, అమడాసాని కేశవరెడ్డి, దొనాపాటి మోహన్ రెడ్డి,పాలపర్తి నారాయణరావు,బలభద్ర జాన్‌బాబు పాల్గొన్నారు. గ్రామ పెద్దల సలహాల సూచనలతో వార్డు సభ్యుల అంగీకారంతో గ్రామపంచాయతీలోని పలు అంశాల మీద తీర్మానం చేశారు. గతంలో చేసిన పనులు చేయదలచిన పనుల మీద సభ్యులతో సమావేశంలో ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి బ్రదర్స్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయండి

## కలెక్టర్‌ను కోరిన వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 22)

బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా సమీక్ష సమావేశంలో ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ వేసవిలో తమ ప్రాంతంలో మంచినీటికి తీవ్ర ఎద్దడి ఉంటుందిన్నారు. ఈ దృష్ట్యా ఇప్పటి నుంచి అలాంటి గ్రామాలను గుర్తించి తాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయడంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ను కోరారు. దోర్నాల లోని గిరిజనుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి అవసరమైన నిధులు కేటాయించి నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని మంత్రిని కోరారు. ఎర్రగొండపాలెం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాత్ ల్యాబ్ ఏర్పాటు చేయడానికి దాతలు సుముఖంగా ఉన్నారని ఇందుకు అవసరమైన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.

# వెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఉప సర్పంచ్ యాదాల



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 22)

పామూరు మండలానికి సంబంధించిన షణ్ముఖ వెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను బుధవారం యాదాల జ్యువెలరీ షాపులో పామూరు పట్టణ ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్ ఆవిష్కరించారు. ప్రజల సమస్యలను అధికారులకు తెలియజేసేది పత్రికలని, పార్టీలకు అతీతంగా మీ పత్రికలు పనిచేయాలని ఆయన అన్నారు.

# ఎమ్మెల్యేకు ఆహ్వానం



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 22)

కనిగిరి నియోజకవర్గం పామూరు పంచాయతీ విశ్రాంత పంచాయతీ కార్యదర్శి స్వర్గీయ సత్తార్ కుమారుడు షేక్ పెద హాజీ మలన్, పర్వీన్‌ల కుమార్తె నీహా, జనాబ్ సయ్యద్ జిలాని సాహెబ్, హాలీమా దంపతుల కుమారుడు సయ్యద్ అబ్దుల్ ఖాదర్‌ల వివాహ వేడుకలు శుక్రవారం పామూరు పట్టణంలోని అనిల్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్న సందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి పెద హాజీ మలన్, చిన్న హాజీ మలన్‌లు బుధవారం ఆహ్వాన పత్రికతో వివాహానికి హాజరు కావాలని కోరారు. హాజీ మలన్ లతో పాటు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి వివాహానికి ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

# మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యారవ



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 22)

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యారవ శ్రీనివాసులు బుధవారం ఓ ప్రకటనలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ పునర్వైభవం సాధించడంలో లోకేష్ పాత్ర కీలకమైనదన్నారు. యువ నాయకత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో జరగడం అభినందనీయమని అన్నారు.

# ఫైనాన్స్ అనుమతి రాగానే రుణాల దరఖాస్తులకు ఆన్లైన్ సైట్ రుణాలను గ్రౌండింగ్ చేస్తాం

## దళిత నేత నీలం నాగేంద్రకు తెలిపిన మంత్రి స్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 22)

ఫైనాన్స్ అనుమతి రాగానే ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీ కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తు చేసుకునే సైట్ ప్రారంభిస్తామని, యూనిట్లు గ్రౌండ్ చేస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రకటించారు. బుధవారం కలెక్టరేట్లో వివిధ శాఖల సమీక్షకు హాజరైన మంత్రి స్వామితో దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడారు. కార్పొరేషన్ రుణాల గురించి చర్చించారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ ,కార్పొరేషన్ల లోన్ యూనిట్ల సంఖ్యను పెంచాలని, రుణాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఆన్లైన్ ఓపెన్ చేయాలని నాగేంద్రరావు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర మంత్రితో మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ 912 యూనిట్లు, బీసీ కార్పొరేషన్ 1094 యూనిట్లు, ఎస్టీ కార్పొరేషన్ కేవలం 113 యూనిట్లు ఇచ్చేందుకు 2024-25 యాక్షన్ ప్లాన్లు రూపొందించాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కార్పొరేషన్లన్నీ ఒట్టిపోయాయని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ఒక రుణం కూడా ఇవ్వలేదన్నారు. 2014 లో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రకాశం జిల్లాలో 2015-16 ఆర్థిక సంవత్సరానికి సుమారు 2500 యూనిట్ల రుణాలు మంజూరు చేసిందన్నారు. 2024లో మళ్ళీ అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీకి జతగా, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కూడా ఉన్నప్పటికీ, లోన్ యూనిట్ల సంఖ్య సగం కంటే తక్కువగా ఉందని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. లోన్లు కోసం దరఖాస్తు చేసుకునే అర్హుల వయోపరిమితిని 60 సంవత్సరాల వరకు పొడిగించారని, అయితే పెరిగిన అర్హులకు తగినట్టుగా లోన్ల సంఖ్యను మాత్రం పెంచలేదన్నారు. దీనికి తోడు బీసీ కార్పొరేషన్ అధికారులు జనవరి 8 నుంచి లోన్లు కావలసినవారు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని ప్రకటన చేశారని, అయితే ఓబిఎంఎంఎస్ సైట్ ఓపెన్ కాలేదన్నారు. నిజానికి 8 నుంచి 23 తేదీలోపు రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని గడువు విధించారని, దరఖాస్తు చేసుకునే సైట్ ఓపెన్ కాకపోతే, దరఖాస్తు చేసుకునే అవకాశం ఇంకెక్కడుందన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా, జిల్లా వాసిగా ప్రభుత్వంతో మాట్లాడి ప్రకాశం జిల్లాకు, తదనుగుణంగా రాష్ట్రంలోనే అన్ని జిల్లాల్లో యూనిట్ల సంఖ్యను పెంచాలన్నారు. బ్యాంకు లింకు రుణాలతో పాటు, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి బ్యాంకులతో సంబంధంలేని ఎన్ఎస్ఎఫ్డిసి, ఎన్ఎఫ్ఎస్బిసి రుణాలను ఇచ్చేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. ఇందుకు స్పందించిన మంత్రి స్వామి మాట్లాడుతూ, గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్క రుణం కూడా ఇవ్వలేదని, ఓటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తాము రుణాలు ఇస్తున్నామన్నారు. ఫైనాన్స్ క్లియరెన్స్ కోసం ఎదురు చూస్తున్నామని, ఫైనాన్స్ క్లియరెన్స్ రాగానే దరఖాస్తులు తీసుకుంటామని, రుణాలు మంజూరు చేస్తామని మంత్రి స్వామి నీలం నాగేంద్రకు తెలిపారు. మంత్రి స్వామితో నాగేంద్ర మాట్లాడే సమయంలో ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, కందుల నారాయణరెడ్డి, వైపాలెం ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబులు ఉన్నారు.

# పద్య కవుల్లో ప్రజాకవి మల్లవరపు జాన్

## ఘనంగా జాన్ కవి, ఎండ్లూరి సుధాకర్‌ల జయంతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 22)

పద్య కవుల్లో ప్రజాకవి మల్లవరపు జాన్ అని న్యాయవాది, సామాజికవేత్త అట్లూరి రాఘవులు పేర్కొన్నారు. ప్రముఖ పద్య కవి, మధురకవి మల్లవరపు జాన్, ప్రముఖ కవి ఎండ్లూరి సుధాకర్ సాహితీ జయంతి సభ ఒంగోలు జానుడి సాహిత్య కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విద్యావేత్త ఎద్దు విజయకుమార్ అధ్యక్షత వహించగా జానుడి డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ సంచాలకత్వం వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాఘవులు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన జాన్ మాస్టారు కవిగా ఎన్నో ప్రయోజనవంత కవిత్వాన్ని సృష్టించారని అన్నారు. చందస్సు, అలంకార శాస్త్రం మీద గొప్పపట్టు ఉన్న జిల్లా కవిగా రాష్ట్ర వ్యాప్తంగా ఖ్యాతిని పొందారని అన్నారు. ఈ సభలో బహుజన కెరటాలు ప్రతినిధి చప్పిడి కోటేశ్వరరావు, అసోసియేషన్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ ప్రతినిధి జాన్ సామ్యూల్ తదితరులు ప్రసంగించగా సభలో ప్రజా గాయకుడు సురేష్ పాడిన గీతాలు అలరింపజేశాయి . ఈ కార్యక్రమంలో న్యాయవాది ఆడే రామ సుబ్బారావు, లెక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులు దారా మోహన్, బ్రహ్మయ్య, సాయి రాజేష్, సాహిత్య పరిశోధకుడు నోసిన వెంకటేశ్వర్లు, శానం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





# వెలుగొండ జలాల సాధనకై తరలి రండి

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 22)

నేడు జరగనున్న వెలుగొండ ప్రాజెక్టు జలాల సాధన కోసం జరిగే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో రావాలని సిపిఎం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలో దొడ్డి చింతల, తురకపల్లి,కోట గుండ్ల,దాసలపల్లి ముప్పలపాడు, వీరరాంపురం, వాలిచర్ల, పాపిరెడ్డిపల్లి, వెంగపల్లి తదితర గ్రామాలలో బుధవారం కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగొండ జలాలు సాధించేంతవరకు పోరాటం కొనసాగించేందుకు నేడు జరగనున్నటువంటి బహిరంగ సభ వేదిక కానుంది అని తెలిపారు. ఈ బహిరంగ సభకు సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు తో పాటు రైతు సంఘం, కార్మిక సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పాల్గొంటారన్నారు. ఈ బహిరంగ సభ ముఖ్య ఉద్దేశం ఫ్లోరిన్ రహిత త్రాగునీరు రైతులకు సాగునీరు అందించేందుకు పోరాటాల రూపకల్పనకు నాంది కానున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు కనిగిరి సుందరయ్య భవనం వద్ద ప్రారంభ కార్యక్రమం ఉంటుందని, అనంతరం ఆర్ అండ్ బి బంగ్లా నుండి పామూరు బస్టాండ్ మీదుగా క్లబ్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ర్యాలీ అనంతరం బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు రైతులు, కూలీలు, కార్మికులు, ఉద్యోగులందరూ కూడా పాల్గొని జయప్రదం చేయాలని వెలుగొండ జలాల సాధించేంతవరకు పోరాటాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోతురాజు మంగయ్య, కత్తి ఏబు, రాబర్ట్, నాగయ్య, గోన చిన్న నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలపాడు పరిధిలో పొలం పిలుస్తోంది

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 22)





ఈ నెల 22వ తేదీన తలమలు రైతు సేవా కేంద్రం, ఉప్పలపాడు రైతు సేవా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తోంది జరిగింది. ఉద్యానశాఖ అధికారి, పొదిలి సంధ్య మాట్లాడుతూ మిరపలో కాయ కోత అనంతరం యాజమాన్యం తెలిపారు. కాయకోతకు 20 రోజుల ముందు పురుగు మందులను వాడరాదన్నారు. మబ్బులతో కూడిన వాతావరణంలో కోతను చేపట్టకూడదు. అపరిశుభ్రమైన సంచులు, ఎరువుల సంచులను కోతకు, కోసిన కాయలు తీసుకు వెళ్ళడానికి ఉపయోగించకూడదన్నారు. కోసిన కాయలను టార్పాలిన్ మీద పలుచగా వేసి తరచూ తిప్పుతూ ఎండబెట్టాలన్నారు. కాయ ఎండబెట్టడం గురించి మాట్లాడుతూ కోసిన కాయలను కల్లాలలో ఎండబెట్టాలి. కాయ ఎండటానికి వాతావరణాన్ని బట్టి 2 నుండి 3 వారాలు టార్పాలిన్ షీట్ లేదా అనువైన చోట సిమెంట్ కల్లాల మీద ఎండబెట్టినచో మిరపకాయలు వేగంగా ఎండడమే గాక నాణ్యత కలిగి ఉంటుందని పేర్కొన్నారు. ఎండిన కాయలను టార్పాలిన్‌తో కప్పాలి. ఎండిన మిరపకాయలను సంచులలో నింపే సమయంలో మిరపకాయలపై నీరు చల్లకూడదన్నారు. తెగులు సోకిన, తాలు, దెబ్బతిన్న, తక్కువ రంగు కలిగిన కాయలను వేరి వేయాలి. మిరపకాయలను 11% తేమ వచ్చేవరకు ఎండబెట్టాలి.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు,ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ

## - పంపిణీ చేసిన పద్మావతి అందరికీ ఆదర్శం - విద్యాశాఖ అధికారులు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 22)

యర్రగొండపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మావతి సేవలు ఆదర్శనీయమని ముఖ్య అతిథి ఎంఈవో ఆంజనేయులు తెలిపారు. యర్రగొండపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పిచ్చారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు పదోతరగతి పరీక్షలు దృష్ట్యా వారికి అవసరమైన పరీక్ష అట్టలు, పెన్నులు 83 మందికి సుమారు రూ.6,000 ఖర్చుచేసి ఇచ్చారని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గతంలో కూడా పద్మావతి గారు విద్యార్థులకు స్టడీఅవర్ లో టిఫిన్ కూడా ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. తన కూతురునీ కూడా ఇక్కడే గవర్నమెంట్ స్కూల్లో చదివించడం అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయులు ఎంత కష్టపడి తరగతులు నిర్వహించినా తోడ్పాటు అందించినా చదవాల్సింది మంచిగా పరీక్షలు రాయాల్సింది విద్యార్థులేనని బాగా చదవాలని, మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. మరో ముఖ్య అతిథి యంఇఓ 2 మల్లునాయక్ మాట్లాడుతూ క్రమశిక్షణ, సమయ పాలన ఎంతో ముఖ్యమని విద్యార్థులు తప్పక ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని తెలిపారు. అధ్యక్షుడు పిచ్చారావు మాట్లాడుతూ ఉన్న సమయం ఉపయోగించుకోవాలని, విద్యార్థుల బాగుకోసం పద్మావతి గారు ఈ సహాయం చేయటం ఎందరికో ఆదర్శమనీ ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థుల శ్రేయస్సు ఉత్తమ ఫలితాలే ధ్యేయంగా పాటుపడుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఉపాధ్యాయురాలు పద్మావతీ గారు మాట్లాడుతూ విద్యార్థులు చక్కని మార్గంలో మంచి ఫలితాలు సాధించాలని, ఏదో తనకు, తన కూతురు విద్యకు తోచిన చిన్నపాటి సాయంమే నని తన గొప్పమనసు చాటుకుని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## శ్మశానికి దారి చూపండి దొర....!





**(షణ్ముఖ వెలుగు,ఉలవపాడు, జనవరి 22)**
మండల పరిధిలోని వీరేపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలైన (మాల, మాదిగ, ఎరుకల,యానాది)బి.సి సామాజిక వర్గాలకు చెందిన (బలిజ, కమ్మరి, రజక, మంగలి వైగార) ఈ సామాజిక వర్గాల మనుషులు మరణించిన పిదప వీరికి ఎలికేరు ఇరువైపులా కలిగిన ఏరు పోరంభోకు స్థలము కలిగి వున్నది. ఈ సామాజిక వర్గాలకు, శ్మశానంనకు వెళ్లేందుకు కొన్ని దశాబ్ధాలుగా (అంటే గ్రామం ఏర్పడినప్పటి నుండి)సరైన దారి లేక వరి పంట పొలాలు మధ్య మృతదేహాన్ని(పార్ధివదేహాన్ని) ఎలా మోసుకొని వెల్లుచున్నారో ఈచిత్రంలను చూస్తే అర్ధమవుతుంది. అనేక పర్యాయాలు, ఈ గ్రామ ప్రజాప్రతినిధులుగా ప్రభుత్వాలు ,అధికారులు దృష్టికి తీసికెళ్ళినా పరిష్కారం చూపించడం లేదు. ముఖ్యంగా వర్షాకాలంలో, పంటపొలాలు వేసిన సమయాలలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్న ఈ దళిత బహుజనులు సమస్యను పరిష్కరించుటకు చొరవ చూపాలని, ప్రభుత్వాన్ని అదికారులను ప్రజలు ప్రాధేయ పడుతున్నారు.

## విద్యుత్‌శాఖ మంత్రిని కలిసిన తెలుగునాడు యూనియన్

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 22)**



బుధవారం ఆంధ్ర రాజధాని అమరావతిలో సచివాలయంలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కందుకూరు డివిజన్ సెక్రెటరీ టివి కృష్ణారావు తెలుగు నాడు యూనియన్ తరపున కలిసి విద్యుత్ సమస్యలను వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడి త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ఆరోగ్య రక్ష ఆధ్వర్యంలో నేడు లోకేష్ జన్మదిన వేడుకలు

**ముఖ్య అతిథిగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి**
**లోకేష్ చిత్రపటంతో 42 కేజీల కేక్ తయారీ**





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 22)**
నారా లోకేష్ ఆరోగ్య రక్ష కన్వీనర్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరవుతారు. నారా లోకేష్ 42 ఏళ్ళను పురస్కరించుకొని చక్రవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో 42 కేజీల కేకును ప్రత్యేకంగా తయారు చేయిస్తున్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

# గాజు గ్లాసు గుర్తు మాదే

## జనసేన నాయకులు గునుకుల కిషోర్




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 22)**
సమాధానం దొరకని సామాన్యుల సమస్యలకు తాను జవాబుదారీగా నిలిచి జనవాణి విని ఒక్క సీట్ నుంచి 100% స్టైకింగ్ రేట్ తో గెలిచిన మా నాయకుడు పవన్ కళ్యాణ్ కృషే జనసేన పార్టీ కి నేడు శాశ్వత గుర్తుగా గాజు గ్లాస్‌ని కేటాయించడం, సామాన్యుడికి సైతం అందుబాటులో ఉంటూ పారదర్శకమైన పాలన అందించే గుర్తు మా గాజు గ్లాసు అని జనసేన నాయకులు కిషోర్ గునుకుల అన్నారు. జనవాణి నెల్లూరు జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కార మార్గాలను చూపుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రారంభించిన జనవాణి కార్యక్రమం జిల్లా బాధ్యులు వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం బుధవారం జిల్లా జనసేన పార్టీ కార్యాలయం,గోమతి నగర్ జనసేన జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈరోజు కూడా అనేకమంది సామాన్య ప్రజలు వారి సమస్యలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అర్జీల రూపంలో జిల్లా నాయకులకు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్,జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్ రామిరెడ్డి, కార్యాలయం ఇన్చార్జి జమీర్, జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, జనసేన సీనియర్ నాయకులు రవి ఏటూరి, కరీం, పవన్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లు అందజేత బ్యాంక్ మేనేజర్ మురళీకృష్ణ అందజేత

**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 22)**
కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద పామూరు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ముగ్గురు విద్యార్థునులకు ఒక్కొక్కరికి 5000 రూపాయల వంతున బ్యాంక్ మేనేజర్ మురళీకృష్ణ విద్యార్థునులకు అందజేశారు. మార్కొండాపురం పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అత్యాల జోష్నారాణి, ఎండ్లూరి సౌమ్య, పామూరు ప్రభుత్వ పాఠశాలకు చెందిన పాలేటి జెస్సి ఈ స్కాలర్షిప్‌లకు ఎంపిక కాబడ్డారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు పాటించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ మురళీకృష్ణ, మార్కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఎన్‌టిఎస్‌ఇ స్కాలర్‌షిప్ పునరుద్ధరణకు విజ్ఞప్తి

**– కేంద్ర విద్యాశాఖ మంత్రికి తిరుపతి ఎంపీ గురుమూర్తి లేఖ**




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 22)**
ప్రతిష్ఠాత్మకమైన జాతీయ ప్రతిభా అన్వేషణ పరీక్ష (ఎన్‌టిఎస్‌ఇ) స్కాలర్‌షిప్‌ను పునరుద్ధరించాలని తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దిల గురుమూర్తి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కి లేఖ రాశారు. ఎన్‌టిఎస్‌ఇ స్కాలర్‌షిప్ గత కొన్ని దశాబ్దాలుగా దేశంలోని ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషించిందని, ఈ పథకం ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయం అందించి, వారిని ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రేరేపించిందని ఈ లేఖలో పేర్కొన్నారు. ఈ స్కాలర్‌షిప్‌ను నిలిపివేయడం వల్ల ఇప్పటికే అర్హత సాధించిన అనేక మంది విద్యార్థులు తమ విద్యను కొనసాగించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీని ఫలితంగా, వారి భవిష్యత్తు ఆగమ్య గోచారంగా మారే అవకాశం ఉందని ఆంధోళన వ్యక్తం చేశారు. ఎన్‌టిఎస్‌ఇ స్కాలర్‌షిప్‌ను తిరిగి అమలు చేయడం ద్వారా ఈ పథకానికి లబ్ధిపొందిన వారు సకాలంలో ఆర్థిక సాయాన్ని అందుకొని, భవిష్యత్తు తరాలకు కూడా విద్యా ప్రేరణ అందుతుందని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థుల అర్హతలకు గౌరవం ఇచ్చేలా ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించి పునరుద్ధరించాలి అని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ఈ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# మంచులో ఒంగోలు....





**ఉదయం 9 గంటలకు కూడా హైవే పై మంచుతో రహదారులు నిండిపోయాయి. ఆ దృశ్యాలను షణ్ముఖ వెలుగు దిన పత్రిక స్టాఫ్ ఫొటోగ్రాఫర్ ఉబ్బా అశోక్ తన కెమెరాలో బంధించాడు ఇలా.....!!**







## కలికి సత్యనారాయణరెడ్డి సోదరి ఉత్తర క్రియలకు చేజర్ల హాజరు

**నివాళులర్పించిన చేజర్ల**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 22)**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కలికి సత్యనారాయణ రెడ్డి సోదరి మావుళ్ల వనమ్మ ఉత్తర క్రియల సందర్భంగా కోవూరు శాంతి నగర్‌లోని వారి నివాసంలో జరిగిన ఉత్తర క్రియలకు హాజరై ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటురు విజయ్, మారుబోయిన వెంకటేశ్వర్లు, ఖలీల్, భగవాన్, తదితరులు ఉన్నారు.

## పంచాక్షరి జయశంకర్ పెద్దకర్మకు హాజరైన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 22)**
నెల్లూరు 44వ డివిజన్‌లో వైఎస్ఆర్సిపి నాయకులు పంచాక్షరి అగ్నేష్ తండ్రి పంచాక్షరి జయశంకర్ పెద్ద కర్మ కార్యక్రమానికి వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై.. పంచాక్షరి జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి చంద్రశేఖర్ రెడ్డి వెంట వైసీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, 46 డివిజన్ కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్, 44వ డివిజన్ కార్పొరేటర్ నీలి రాఘవరావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, 11వ డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ముంగమూరు అశ్రిత్‌రెడ్డి, వాణిజ్య విభాగం నాయకులు కిషణ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ తల్లి గ్రామ పొంగళ్ళు వేడుకలో ఎమ్మెల్యే

**అల్లూరు అల్లుడికి ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు, గ్రామస్తులు**
**అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**
**రూ.45 లక్షలతో సిమెంటు రోడ్లు వేపిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, కావలి, జనవరి 22)**
అల్లూరు మండలం గోగులపల్లిలో జరిగిన పోలేరమ్మ తల్లి తిరునాళ్ళ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు కావలి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. గోగులపల్లి గ్రామంలో 45 లక్షలతో సిమెంట్ రోడ్లు నిర్మిస్తానని..ఈ గ్రామ ప్రజలు నామీద చూపుతున్న అభిమానం ఎనలేనిది తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com